
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 02, ఆగష్టు 2024 16 పేజీలు



## నేడు ఎడమ కాల్వకు నీటి విడుదల

- నీటి విడుదల కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు

2 లో..



# రైతుల్లో చిగురిస్తున్న.. ఆశలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** వరద నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు చేరుతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జూరాల నుండి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద చేరడంతో శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు నీరు చేరుతుంది. దీంతో వానాకాలం వరి సాగుకు సాగర్ ఎడమ కాలువ నీరు నేడు చేయనున్నారు. సాగర్ ప్రాజెక్టులో రోజురోజుకు నీటి సామర్థ్యం పెరుగుతుండడంతో ఎడమ కాలువ నీరు విడుదల చేస్తారని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3 లక్షల క్యూసెక్కులపైగా నీటిని సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు సమాచారం. 590 అడుగులు సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది. రోజురోజుకు నీటిమట్టము పెరుగుతుంది.

- నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద
- నిలిపివేసిన ఎడమ కాలువ ఆధునీకరణ పనులు
- నేడు ఎడమ కాలువ నీరు విడుదల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న రైతులు

2 లో..

## మాదక ద్రవ్యాల నియంత్రణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ**

నల్గొండ జిల్లాలో మాదక ద్రవ్యాలు ఏ రూపంలో ఉన్న నియంత్రించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గురువారం తన చాంబర్‌లో జిల్లా ఎస్పీ శరథ్‌చంద్ర పవార్‌తో కలిసి నిర్వహించిన జిల్లాస్థాయి నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్ కార్డ్) (మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ)



2 లో..

## రుణ మాఫీలో తప్పని.. కొర్రీలు

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ ప్రక్రియ, అర్హులైన రైతుల దరికి చేరడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవైసీ తప్పులు నమోదులతో అనేకమంది రైతుల కొంపలు కొల్లేరు చేసినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిల్లాలో ఎక్కడ చూసిన మాఫీ జాబితాలో చోటు దక్కని పేద రైతులు వ్యవసాయ శాఖ, బ్యాంకర్ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. కుటుంబాలకు సంబంధం లేని ఆధార్ నెంబర్‌లు జమ చేయడంతో రూ.50వేల లోపు పంట రుణం పొంది ప్రభుత్వం ప్రకటించిన తొలి విడత రూ.లక్ష మాఫీ జాబితాలో చోటు దక్కని సంఘటనలు అనేకం ఉన్నాయి.

- ఆశపడి భంగపడుతున్న అన్నదాతలు
- కొంపలు ముంచిన కేవైసీ తప్పుల తడకలు
- ఒకే ఆధార్‌నెంబర్‌తో ఇద్దరు, ముగ్గురు రైతుల వివరాలు
- రేషన్‌కార్డు లేక దూరమైన మరికొంతమంది
- తొలగని చిక్కుముడులు
- తీరని అన్నదాత కన్నీళ్లు



2 లో..



## కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదం

- 15మందికి గాయాలు
- లారీని ఢీకొన్న మినీబస్సు

2 లో..

# రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మంగళవారము 517 అడుగులకు నీటి మట్టం చేరింది. సాగర్ ఎడమ కాలువ కింద నారుమళ్ళకు నీరు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరుగుతున్న నేపథ్యంలో నారుమళ్ళకు నీరు ఇస్తే అదునులో నాట్లు వేసుకోవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. భారీ ఇనోఫ్లో 20 టీఎంసీలకు పైగా నీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. ఆగష్టు 2న నీటిని ఎడమ కాలువకు విడుదల చేయనున్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేస్తారు. ప్రాజెక్టులో నీటి సామర్థ్యాన్ని బట్టి మేజర్ కాలువలకు, చెరువులకు నీరు విడుదల చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఎడమ కాల్వతోపాటు పరిధిలోని ఎత్తిపోతల పథకాల కింద సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో నార్మల్‌లు సిద్ధంగా ఉన్నాయి. పలుచోట్ల నాట్లు కూడా వేశారు. మరికొందరు రైతులు సాగర ఎడమ కాలువ నీటి విడుదలకు ఎదురుచూస్తున్నారు. ఆగష్టు 15 నాటికి పూర్తి స్థాయిలో నాట్ల ప్రక్రియ పూర్తి గావించే దిశగా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో అన్ని ఆధునికీకరణ పనులు నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు పలువురు కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. కాల్వ లైనింగ్ పనులు నిలిపివేయనున్నారు. 2020లో సాగర్ ఎడమ కాలువకు ఆగష్టు 7న నీటిని విడుదల చేశారు. 2021లో ఆగష్టు 1న నీటిని విడుదల చేశారు. 2023లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ ప్రాజెక్టు నిండకపోవడంతో నీటిని సకాలంలో విడుదల చేయలేకపోయారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొందరు రైతులు వానాకాలము, యాసంగి పంటల సాగు చేయకుండానే భూములను బీడ్‌గా ఉంచారు. బోర్లు, వ్యవసాయ బావుల నిర్మాణము చేపట్టి వరి సాగు చేశారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. 2023 వానాకాలం, యాసంగి సీజన్‌లలో రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. వ్యవసాయానికి స్వస్తి పలికి కొందరు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. ఈ ఏడాది వానాకాలము వరి సాగు గాను సాగర్ ప్రాజెక్టులో నేటి సామర్థ్యం పెరుగుతుండడంతో రెండు, మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తారని రైతులు ఆశిస్తున్నారు. సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరగటం మరోవైపు సాగర ప్రాజెక్టుకు నీటి సామర్థ్యం పెరుగుతుండడంతో ఈ ఏడాది రెండు పంటలు పుష్కలంగా పండుతాయి అని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ సూర్యాపేట జిల్లాలో 3.5లక్షల ఎకరాలు ఉన్నాయి. ఎత్తిపోతల పథకాల కింద మరో 80వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏ ఎమ్మార్, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు కింద మరో 2.5 లక్షల ఎకరాలు సాగు కానుంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలం సీజన్‌లో వరి సాగు ఎకరాల సంఖ్య పెరగనుంది. ఏది ఏమైనాప్పటికీ శ్రీశైలం ప్రాజెక్టు నుండి వరద ఉధృతి కొనసాగుతుండడంతో సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం మరింత పెరిగి ఎడమ కాలువ నీరు విడుదల చేసి వానాకాలం వ్యవసాయ పనులకు ప్రభుత్వము సహకరిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. గత వారం రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్ జలాశయానికి 50 టీఎంసీల నీరు వచ్చి చేరింది. రెండు రోజుల్లో 24 టీఎంసీల నీరు వచ్చి చేరగా బుధవారం నాటిని సాగర్ ప్రాజెకుట్లుఓ 5 26అడుగులకు చేరింది. సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయనున్నందున బుధవారం సంబంధిత అధికారులు ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్‌ను సందర్శించారు. సాగర్ జలాశయంలో 530 అడుగులకు నీరు చేరితే మోటార్ల ద్వారా వరద కాలువకు నీరు విడుదల చేసే సౌలభ్యం ఉంది. ఈ కాలువ ద్వారా చెరువులను నింపాలని రైతులు కోరుతున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నడంతో అల్మట్టి డ్యాం, నారాయణపూర్ డాములు నిండాయి, వరద పెరగడంతో జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు వరద నీరు చేరుతుంది. దీంతో ఆయా ప్రాజెక్టుల్లో నీటి సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వానాకలం సీజన్‌లో రైతులు అదునులో వరి నాట్లు వేసుకునే అవకాశం కలిగింది. నేడు సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవనున్నందున వానాకాలం, యాసంగి రెండు పంటలు సాగు చేసుకున్న అవకాశం కలిగింది. నేడు ఎడమ కాలువ నీరు విడుదల చేస్తున్నందున రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రుణమాఫీలో తప్పని కొర్రీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒకే కుటుంబంపై కుటుంబాలకు సంబంధం లేని ఇద్దరు, ముగ్గురు ఆధార్ నెంబర్‌లు జమ చేయడంతో రుణమాఫీ జాబితాలో పలువురు రైతులకు అవకాశం దక్కకుండా పోయింది. దీనికి తోడు పట్టాదారు పాస్‌పుస్తకం వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతాలో ఇంటి పేరు ఏ ఒక్క అక్షరం తప్పు దొర్లినా రుణమాఫీ జాబితాలో అవకాశం దక్కకుండా పోవడంతో అన్నదాతలు నెత్తినోరు బాధుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో రెండవ విడత రుణమాఫీ ప్రక్రియలో సైతం అర్హులైన అనేకమంది రైతుల వివరాలు నమోదు కాలేనట్లు తెలుస్తుంది. రుణమాఫీలో కొండంత ఉపశమనం లభిస్తుందని ఆశించిన అన్నదాతలకు సాంకేతిక సమస్యలు, అధికారుల తప్పుడు గణాంకాల నమోదుతో భంగ పడాల్సిన దుస్థితి నెలకొంది. గత 13 రోజుల క్రితం రుణమాఫీ ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపి తొలి విడత, మలి విడతకు శ్రీకారం చుట్టినా తొలివిడత జాబితాలో దొర్లిన తప్పులతో చోటు చేసుకున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి అటు బ్యాంకర్లకు, ఇటు వ్యవసాయ శాఖ అధికారులకు సవరణల అవకాశం కల్పించకపోవడంతో ప్రభుత్వ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా డీసీసీబీ పరిధిలో 16,709 మంది రైతులకు రూ.10,358లక్షల నిధులు మంజూరు కావాల్సి ఉండగా కేవలం 12,975 మంది రైతులకు, సుమారుగా 62,032లక్షల నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. రూ.లక్షకు పైగా 3734 మంది రైతులకు సుమారుగా రూ.4125లక్షలు విడుదల కావాల్సి ఉంది. 1,2వ విడత కలిపి యాదాద్రి జిల్లాలో 51,278 మంది రైతులకు 358.78 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 36,483 మంది రైతులకు రూ.199.87కోట్లు, రెండవ విడతలో 18,128 మంది రైతులకు గాను రూ.177.48కోట్లు జమ చేయాల్సి ఉన్నట్లు అధికారుల గణాంకాలు సిద్ధం చేసినప్పటికి కేవలం 16,143 మంది రైతులకు, సుమారుగా రూ.165.87కోట్లను రైతుల ఖాతాలో జమ చేసినట్లు అదికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా డీసీసీబీ ఆధ్వర్యంలో ఆలేరు బ్రాంచ్ పరిధిలో 206 మంది రైతులకు గాను రూ.1,32లక్షలు, భువనగిరి బ్రాంచ్ పరిధిలో 320 మంది రైతులకు రూ.2,33లక్షలు, బీబీనగర్ బ్రాంచ్ పరిధిలో 420 మంది రైతులకు గాను 34.29కోట్లు, చౌటుప్పల్ బ్రాంచ్ పరిధిలో 430 మంది రైతులకు గాను రూ.34.24కోట్లు, మోత్కూరు బ్రాంచ్ పరిధిలో 670 మంది రైతులకు గాను 51.14కోట్లు, రామన్నపేట బ్రాంచ్ పరిధిలో 170 మంది రైతులకు గాను రూ.15.97కోట్లు, వలిగొండ బ్రాంచ్ పరిధిలో 157 మంది రైతులకు గాను రూ.12.95కోట్లు, యాదగిరిగుట్ట బ్రాంచ్ పరిధిలో 624 మంది రైతులకు గాను రూ.52.92కోట్లు రైతుల ఖాతాలో రెండవ విడత జమ చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో 4,00,518 మంది రైతులకు గాను సుమారుగా రూ.2159కోట్లు మాఫీ చేస్తే అందులో యాదాద్రిభువనగిరి జిల్లాలో 59,726 మంది రైతులకు గాను రూ.364 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు పచ్చజెండా ఊపుతున్న కేవైసీ వివరాల నమోదు సందర్భంలో దొర్లిన తప్పులే అనేకమంది రైతు కుటుంబాలకు శాపంగా మారిన తప్పులను సరిచేయకుండా రెండవ విడత ప్రక్రియకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేయడంతో అనేకమంది రైతులు నెత్తి, నోరు బాధుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రుణమాఫీ పథకం అమలులో చోటు చేసుకున్న చిక్కుముళ్లను తొలగించడంతో పాటు అర్హులైన రైతులందరికి సకాలంలో రుణమాఫీ నిధులను అందించే అన్నదాతలకు ఏ మేరకు ఆపన్నహస్తం అందిస్తారో వేచి చూడాల్సిందే.

# నేడు ఎడమ కాల్వకు నీటి విడుదల

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త అగస్టు 1ః**

నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారి పూర్తి స్థాఇ నీటిమట్టానికి చెరువులో ఉంది. దీంతో అయకట్టు ప్రాంతంలోని రైతాంగానికి పంటలకు గాను శుక్రవారం నాడు నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో హెడ్ రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేయడానికి పలువురు మంత్రులు హాజరవుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు



తెలిపారు. శుక్రవారం నీటి విడుదల కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్‌లు తదితరులు నీంటి విడుదల కార్యక్రమంలో పాల్గొనన్నటులన తెలిపారు. నీటి విడుదల కార్యక్రమానికి ముందు

మంత్రులంతా హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి సాగర్ చేరుకుంటారని అనంతరం నాలుగు గంటల ప్రాంతంలో ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి మంత్రులు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారన్నారు.

# కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదం -

**గరిడేపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 15మంది గాయపడ్డారు. మండలంలోని కీతవారిగూడెం శివారులో ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో అర్ధరాత్రి సమయంలో బస్సు,లారి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు డ్రైవర్లతో సహ 13మంది గాయపడ్డారు. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికి అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం, విశాఖపట్టణం, కాకినాడకు చెందిన 21 మంది సాయి భక్తులు తీర్థయాత్రకు గత నెల 24వ తేదిన మినీ బస్సులో బయలుదేరారు. దీనిలో భాగంగా షిర్డికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పలు సాయి దేవాలయాలను సందర్శించుకుంటు వస్తున్నారు. బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామ శివారులో ఉన్న సాయిబాబా ఆలయాన్ని సందర్శించి బయలుదేరారు. ఈక్రమంలో గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామ శివారులో హుజుర్‌నగర్ వైపుకు వెళ్తున్న మినీ బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారిని ఢీకొంది. ఈప్రమాదంలో బస్సుముందుభాగం నుజ్జు నుజ్జయ్యింది. బస్సునడుపుతున్న డ్రైవర్‌తో పాటు అదనపు డ్రైవర్‌కు తీవ్రగాయాలు కాగా, బస్సులో ప్రయాణిస్తున్న 13మందికి గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోవటంతో స్థానికుల సహయాంతో బయటకు తీశారు. గాయపడిన వారిని హుటాహటిన హుజుర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ప్రయాణికులంతా 50 సంవత్సరాల వయస్సుపైబడినవారే ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును చూసిన వారందరు ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవవగాహన కల్పించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికి పోలీసులతో పాటు ఇతర సంబంధిత శాఖలన్ని సంపూర్ణ సహకారం అందించినప్పుడే పూర్తిస్థాయిలో మాదక ద్రవ్యాలను నియంత్రించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో గంజాయి ఎక్కువగా ఉన్న దృష్ట్యా ముందుగా గంజాయిపై ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. గంజాయి ఒక సామాజిక దురాచారంలా తయారైందని దీనిని పూర్తిస్థాయిలో తుడిచిపెడితేనే సమాజం బాగుపడుతుందని, ఇందుకు కావాల్సిన అన్ని చర్యలను ప్రతి శాఖ తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల్లో గంజాయి వంటి మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా వచ్చే వారం ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో "గంజాయి వ్యతిరేక వారోత్సవం" నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. "గంజాయి వ్యతిరేక వారోత్సవం"లో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ప్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మధ్యమాలు, సినిమా థియేటర్లు, స్థానిక కేబుల్ ఛానళ్లలో గంజాయి వినియోగం వల్ల కలిగే వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఆగష్టు 7 నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు సంబంధించిన శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని ముందుగా మీడియా ప్రతినిధులకు గంజాయి నియంత్రణపై వర్క్ షాప్‌ను ఏర్పాటు చేయాలని ఆ తర్వాత గ్రామాలలో గ్రామస్థాయి సమావేశం నిర్వహించి ర్యాలీ నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని, పాఠశాలల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీల వంటివి నిర్వహించాలని మరుసటి రోజు 2 కె రన్ నిర్వహించాలని చెప్పారు. సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈ అంశంపై ప్రత్యేకించి అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాక స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గంజాయిపై ప్రత్యేకించి ఒక శకటాన్ని, స్టాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలు ప్రత్యేకించి గంజాయి వినియోగం, రవాణా ఎక్కువగా ఉందని, జాతీయ జాతీయ రహదారి నిడివి సుమారు 70 కిలోమీటర్లు ఉండడం, గంజాయి రవాణాకు అనుకూలంగా ఉన్నందున గంజాయి రవాణా జరుగుతుందని తెలిపారు. గంజాయిని నియంత్రించేందుకు జిల్లాలో "మిషన్ పరివర్తన" ద్వారా పోలీసు శాఖ ప్రతి గ్రామానికి ఒక పోలీస్ అధికారిని ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నప్పటికి ఇతర శాఖల సహకారం తప్పనిసరి అని అన్నారు. ప్రత్యేకంగా గంజాయి తీసుకోవడం వల్ల పూర్తిగా బానిసై పోయిన వారిని మామూలు మనుషులను చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా డి-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎక్కడైనా పొలాలు, అటవీ ప్రాంతంలో గంజాయి పండించినట్లయితే వాటిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించేలా వ్యవసాయ, అటవీ శాఖలు సహకారం అందించాలని, అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు గంజాయిపై అవగాహన కల్పించి ఎవరు గంజాయి వంటి మత్తు మందుల జోలికి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందని, అంతేకాక ప్రతి పాఠశాలలో "మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీలను" ఏర్పాటు చేసి పిల్లలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు పోలీసు శాఖ తరఫున అవసరమైన సంపూర్ణ సహకారాన్ని తాము అందిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ, దేవరకొండ ఆర్‌డిఓలు రవి, శ్రీరాములు, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిఈఓ భిక్షపతి, డిఐఈఓ దస్రునాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హుస్సేన్ బాబు, అటవీ, పోలీస్, రెవెన్యూ అధికారులు, మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు.

## చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు ఏర్పాటు చేయాలి :అఖిలపక్షం

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో అఖిలపక్షం ఆద్వర్యంలో జిఓ నెం.50ని రద్దు చేసి చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ రౌంట్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ చౌటుప్పల్ జిల్లాలో రెండో రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉందని, ఈ ప్రాంతం దినదినాభివృద్ది చెందుతున్న తరుణంలో సబ్ కోర్టు ప్రాధాన్యత అవసరమన్నారు. రెవిన్యూ డివిజన్ కేంద్రంలో 60 శాతం కేసులు చౌటుప్పల్‌లో ఉండగా, రామన్నపేటలో 40 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. తక్షణం జిఓ నెం.50ని రద్దు చేసి చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్



చైర్మన్ బత్తుల శ్రీశైలం, అఖిలపక్ష నాయకులు సుర్వి నర్సింహా, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుణమోని వెంకటేశం, సర్వి జంగయ్య, గంగదేవి సైదులు, పబ్బు రాజుగౌడ్, ఎండి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బడుగు లక్ష్మయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, సాయిలు, ఆలె చిరంజీవి, తడక మోహన్, ఎండి.ఖయ్యూం, నల్ల పర్వతాలు, రాజాపేట వెంకటేశం, బొడ్డు అంజిరెడ్డి, కాసుల వెంకటేశం, చెరుకు లింగస్వామి, పల్లె మధుకృష్ణ, యాట వెంకటేశం తదితరులున్నారు.

## సివిల్ సప్లై గోదాంలో జిల్లా విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

### డీలర్ల ప్రమేయం లేకుండానే బియ్యం తరలింపును పసిగట్టిన విజిలెన్స్ అధికారులు

### గోదాం ఇంచార్జీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**చౌటుప్పల్, ఆగస్టు I ప్రభాతవార్త** చౌటుప్పల్‌లోని సివిల్ సప్లై గోదాంపై జిల్లా విజిలెన్స్ డిఎస్‌పి శ్రీకాంత్ నాయకత్వంలోని టీం గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. గోదాంలోని నిల్వలు, పంపిణీ స్టాకు, వచ్చిన స్టాకు రికార్డులను పరిశీలించారు. అదే విధంగా పట్టణంలోని పలు రేషన్ షాపులను సైతం తనిఖీ చేసి స్టాకు వివరాలను పూర్తిగా పరిశీలించారు. గోదాం నుంచి సకాలంలో రేషన్ షాపులకు బియ్యం పంపిణీ చేయడంలో జాప్యం జరుగుతుందని, అందుకు గల కారణాలను గోదాం ఇంచార్జీ సునిల్‌ను అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపులకు తూకం వేసి రేషన్ డీలర్ల వేలి ముద్రలు



తీసుకున్న తర్వాతనే లోడ్ చేసి పంపిచాలి. కానీ అలా చేయకుండానే డీలర్ల ప్రమేయం లేకుండానే ముందస్తుగా లోడ్ చేసి పెట్టిన వైనంను విజిలెన్స్ అధికారులు అక్కడికి వచ్చిన సందర్భంగా గుర్తించామని, ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ గౌస్, ఎఫ్ఆర్ఓ మనోహర్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహారెడ్డి తదితరులున్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కాసం కృష్ణమూర్తి

*బీబీనగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త*




బీబీనగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అని, ఆయన 18వ వర్ధంతి వేడుకల సందర్భంగా గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా మాట్లాడుతూ కాచం కృష్ణమూర్తి తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల కోసం, కూలీలు, రైతుల కోసం భూమి కోసం, భుక్తి కోసం నాడు తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతున్న రోజుల్లో నల్లగొండ జిల్లాలో అంతర్భాగంగా ఉన్నటువంటి జనగాం తాలూకా కార్యచరణలో అంకితభావవానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన బాలయం నుంచి పోరుబాటను ఎంచుకుని చాకలి ఐలమ్మ భూ పోరాటం తదుపరి సాగిన ఊరేగింపుపై గుండాలు సాగించిన కాల్పులకు నేలకొరిగిన దొడ్డి కొమురయ్య ఉదంతమైన జీవితంపై ఎంతో ప్రభావం చూపిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసులు, నాయకులు బండారు శ్రీరాములు, గొలనుకొండ బాలరాజు, ముదురుగళ్ల విష్ణు, పబ్బతి యాదగిరి, కుమ్మరి రాజు, కట్ట సమ్మయ్య, రమేష్, మద్దెల వెంకటేశం, శ్రీనివాసులు తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో ఎమ్మార్పీఎస్ విజయోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

సుప్రీంకోర్టులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్రాల వారీగా అమలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టులో అనుకూలమైన తీర్పు రావడం పట్ల గురువారం చౌటుప్పల్ మంలంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాబిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, ఊదరి వెంకటేష్ మహాజన్, ఊదరి నర్సింహా, సుక్క అర్జున్, బక్క శ్రీనాథ్, చింతల సాయిలు, ఊదరి నర్సింహా, ఆరుట్ల లింగస్వామి, దొనకొండ కృష్ణ, ఊదరి శ్రీనివాస్, ఊదరి నరసింహా, ఎర్ర శంకర్, బద్రి బాలరాజు, గాలయ్య, ఊదరి ఉపేందర్, ఊదరి శ్రీకాంత్, బోదుల గణేష్, ఎర్ర పెంటయ్య, గ్యార సుధాకర్, ఆరుట్ల యాదగిరి, దర్శనం నరసింహులు తదితరులున్నారు.



## పుట్టపాకలో అఖిలపక్షం ఆద్వర్యంలో చేనేత కార్మికుల మహాదీక్షలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త*




చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, త్రిఫ్ట్ స్కీం చేనేతకు చేయూత నూల్ సబ్సీడి చేనేత బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికుల సమస్యలపై అక్షిలపక్షం ఆద్వర్యంలో మహా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనసాగించిన చేనేత బీమా, చేనేత మిత్ర నూలు సబ్సీడి, చేనేత రుణాల మాఫీ, చేనేత వస్త్రాలు సొసైటీలో నిల్వ ఉన్న సరుకును ఖరీదు చేయకుండా చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం స్పందించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అఖిలపక్ష నాయకులు, చేనేత కార్మికులు, చేనేత సంఘం నాయకులు, మాస్టర్ వ్యూవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తంగడపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*




తల్లి పాలు పిల్లలకు అమృతం లాంటిదని జిల్లా ఉప వైద్యాధికారిణి డా॥ ఎల్.యశోద అన్నారు. తంగడపల్లి పిహెచ్‌సి ఆద్వర్యంలో తలిలపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ తంగడపల్లి సబ్ సెంటర్‌లో వేడుకలను నిర్వహించారు. పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించాలని, ముర్రుపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. వేడుకల్లో వైద్యాధికారి డా॥కాంటం రాజు, శశికళ, ఇస్తారి, వసంత, సరళ, వేణుగోపాల్, యాదమ్మ, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు ఉపేంద్ర, వసంత, శోభారాణి, సూపర్‌వైజర్ మాధవి, ధనమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగాలి

### : కాచం వెంకటేశ్వర్లు

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించిన విధానాల మాదిరిగానే మోడీ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం బిజెపి మండల అధ్యక్షులు చిలుకని మల్లేశం అధ్యక్షతన నేలపట్లలోని రాయల్ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ సంక్షేమ పథకాలను వివరించి 8 పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందడాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత ముందుకు సాగాలన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు కగడంచి రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగుతున్నామని, అదే సూ ర్తితో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జీ కర్నాటి ధనుంజయ్య, దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రామనగోని శంకర్, బత్తుల జంగయ్య, ఆలె చిరంజీవి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాలు, భాస్కర్, రాజశేఖర్ తదితరులున్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కుంభం కిరణ్‌జ్యోతిరెడ్డి

**బీబీనగర్, ఆగస్టు I ప్రభాతవార్త** గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికైన తీజ్ వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమణి కుంభం కిరణ్ జ్యోతిరెడ్డి గారు పాల్గొనగా, గిరిజనులు వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, సతీస్ నాయక్, రాజేందర్ నాయక్, సురేష్ నాయక్ తదితరులున్నారు.



## మల్లాపురం గ్రామంలో సెంట్రల్ గవర్నమెంట్ ఏఎస్ఓ బృందం మూడు రోజుల పర్యటన

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సెంట్రల్ గవర్నమెంట్ ఏఎస్ఓ బృందం గత మూడు రోజులుగా పర్యటన చేయడం జరిగింది. అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, విద్య, వైద్యం, అంగన్వాడీ, సంఘాలు, సంఘబంధాల పనితీరు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధం పాడిపరిశ్రమ, డైరి, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం, రైతు బంధు, రైతు బీమా తదితర పనులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీరాజ్ ఏఈ, ఏపిఎం సీసీ ఎంపీటీసీ కరే విజయ, వీరయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో నిరసన ర్యాలీ నిర్వహించిన బిజేపీ శ్రేణులు

-ఆందోళనకు దిగిన బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట ఆలయ ఉద్యోగులను బదిలీ చేయొద్దని అసెంబ్లీలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మార్వోవ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగిన బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. యాదాద్రి దేవాలయంలో పనిచేస్తున్న ఉన్నత అధికారులు అనేక సంవత్సరాలుగా బదిలీలు లేకుండా ఒకే చోట ఉద్యోగాలు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్న విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోలేదు అన్నారు. ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ పైరవీలతో అవినీతికి పాల్పడుతుండగా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ సాక్షిగా మాట్లాడినటువంటి మాటలు సిగ్గుచేటు అన్నారు. ఆలయ ఉద్యోగులకు కొమ్ము కాస్తు ఉద్యోగుల తరపున మాట్లాడుతున్నాడని అన్నారు. ఇదంతా చూస్తుంటే దేవుని మాన్యాలు, ఆస్తులు అక్రమంగా తీసుకోవడం కోసం ఈ ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగుల కోసం స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడడం విడ్డూరంగా ఉంది అన్నారు. భారీగా ముడుపులు ముట్టాయి కాబట్టే ఎమ్మెల్యే వారి గురించి మాట్లాడుతున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అనుకుంటే వసూల్ రాజా అవతారం ఎత్తి స్థానిక ప్రజలను ఇబ్బంది కలిగించే పని చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, జిల్లా ఎస్టీ మోర్చా కిషన్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొమ్మట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ, మండల అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, గుండ్లపల్లి మధు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని అస్థిపంజరం లభ్యం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో ఎన్‌హెచ్ 163 వరంగల్ రోడ్డుకు పక్కన ఉన్న ఎస్‌వీ హైవే సిటి వెంచర్ పక్కన ఉన్న సర్వే నెంబర్ 220లో ఒక గుర్తు తెలియని అస్థిపంజరం పడి ఉన్నది. ఇట్టి అస్థి పంజరంను చూడగా అది మగ అస్థి పంజరంగా గుర్తించారు. వయస్సు సుమారు 60 సంవత్సరాలు, ఇట్టి అస్థి పంజరంపై జంద్యం, మొలతాడు, నెక్కరు కలిగి ఉన్నది. తాళ్లగూడెం గ్రామానికి చెందిన కరోబర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి యాదగిరిగుట్ట పోలీసులు విచారణ చేపట్టారు.

## యాదగిరీషుని బంగారు ఆభరణాలు బహూకరణ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు రాంరెడ్డి, అనూరాద దంపతులు స్వామివారి మొక్కులో భాగంగా స్వామి వారి దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము నిమిత్తము 500 గ్రాముల బంగారం విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర్‌రావుకి అందజేశారు. ముందుగా వారు స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

## ఎస్ఐ పాండుని సన్మానించిన నాయకులు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ పాండును మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథరాజు, పట్టణ అధ్యక్షుడు అనంతుల నవీన్ రెడ్డి, మేడికుంటపల్లి మాజీ ఉప సర్పంచ్ ఏలిమినేటి జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల బంగారి, కొల్లూరి వేణు పాల్గొన్నారు.



## వాసాలమర్రిలో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వవద్దు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వవద్దని బుధవారం గ్రామస్తులు తహసిల్దార్ దేశ్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. వాసాలమర్రి గ్రామ పరిధిలో గల బైరబండ క్వారీ పక్కన ఉన్న భూమిలో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నారని, అట్టి కెమికల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఒకవేళ అక్కడ గనక ఫ్యాక్టరీ ఏర్పడితే అక్కడ పక్కనున్న రామ్ శెట్టి పల్లి, వాసాలమర్రి గ్రామస్తులకు చెరువులు, కొండ కరునుకుంటా, పత్తేకుంట చెరువులు పక్కనే ఉన్నాయని, అవి కలుషితమై వాతావరణ కాలుష్యం ఏర్పడి జనావాసానికి, జీవులకు, పశువులకు, కోళ్ల ఫారాలు అన్నిటికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున విచారణ చేసి ఫ్యాక్టరీకి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని తహసిల్దార్‌కు తెలిపారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో దొమ్మాట బాబు, చుక్క రామ నర్సయ్య, లక్కాకుల నరసింహులు, లక్కాకుల కృష్ణ, సింగం రవీందర్, కొండ చంద్రం, పలుగుల ఆంజనేయులు, బొల్లారం రవి, పలుగుల రజిని కుమార్, పలుగుల జనార్దన్, ఆకుల శ్రీనివాస్, పోగుల నర్సింలు, దుబ్బాక వెంకటేష్, దుబ్బాక శ్రీకాంత్, చిన్నూరి అజిత్, దొమ్మాట రాజు ఉన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ భువనగిరి



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, స్వయం ఉపాధి అవకాశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని భువనగిరి పారిశ్రామిక శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ జి.ఎస్.రామానంద అన్నారు. గురువారం భువనగిరి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంకల్ప్ ప్రాజెక్ట్‌లో భాగంగా 15.05. 2024 నుండి 31.05.2024 వరకు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ డెవలప్మెంట్ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న పరిజ్ఞానం భవిష్యత్తులో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ ప్రాజెక్టు స్టేట్ కన్సల్టెంట్ నజీర్ సిద్దిఖీ, యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంరక్షణ సమితి సభ్యులు ఎర్ర శివరాజ్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు బొక్క రాంబాబు, జిల్లా అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటె లక్ష్మణ్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేటకు చెందిన కోయ యాదమ్మ మరణించగా ఆ కుటుంబానికి గౌటే ఫౌండేషన్ ద్వారా గౌటే లక్ష్మణ్ గురువారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మాజీ సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జస్వంత్, కుమ్మరి లక్ష్మణ్, బెడద నర్సింలు, చల్ మేడి వెంకటేశం, రంగొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ బాలరాజు, కోయ మధు, కోయ బాబు, పెద్దోళ్ల కర్ణకర్, పెద్దోళ్ల మల్లేష్, సిరిపంగ లక్ష్మణ్, శిర్పంగ గణేష్, సిరిపంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఓ కార్యాలయం నుండి నోటీసులు జారీ

*రాజాపేట ప్రభాతవార్త:*




రేణికుంట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ ఎన్నికపై జరిగిన ఫోర్జరీ, ఎన్నికల అవకతవకలపై విచారణ చేయుటకై జిల్లా సహకార అధికారి శ్రీధర్ పాల సెంటర్‌కు సంబంధించిన డైరెక్టర్లు, నూతన చైర్మన్, మాజీ చైర్మన్‌లకు నోటీసులు అందజేశారు. ఎన్నికలలో జరిగిన అవకతవకలపై ఆగస్ట్ 6వ తేదీన విచారణ చేయుటకై సూపరిండెంట్ ఈశ్వరయ్య నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరవ తేదీన జరిగే విచారణలో చైర్మన్, మాజీ చైర్మన్ డైరెక్టర్లు సభ్యులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీధర్, రేణికుంట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సెక్రటరీ పోసుగొండ మధు, చైర్మన్ కోరే వీరయ్య, డైరెక్టర్లు గుర్రం ఇస్తారి, కోరే కృష్ణ, బుడిగె శ్రీను, రావుల వసంత, గ్రామ పెద్దలు బొడ్డుల నరేష్, బండి తిరుమలేష్, బూరుగు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శాసన సభ్యులకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

హాలియా, ప్రభాతవార్త అగస్టు 1:



మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అనుముల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హాలియాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మహిళా శాసన సభ్యులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో మండలాల అధ్యక్షులు పిడిగం నాగయ్య, జటావత్ రవి నాయక్, నల్లగొండ సుధాకర్, వడ్డ సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, శ్రీకర్, సైదాచారి, హుస్సన్, అవుల శ్రీనివాస్, రాజేష్ నాయక్, బొమ్మిఎల్లి అంజనేయులు, నాయకులు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిముర్రుపాలు పట్టించాలి

హాలియా, ప్రభాతవార్త అగస్టు 1:



బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత తొందరగా మొట్టమొదటగా వచ్చే పసుపచ్చని చిక్కని తల్లి ముర్రుపాలను బిడ్డకు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో అనుముల మండల పరిధిలోని వీర్లగడ్డదండా, పేరూరు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బిడ్డకు ముర్రు తాగించడం మొదట ఇచ్చే టీకా అని ఈపాలు పట్టించడం వల్ల బిడ్డ ఇన్ఫెక్షన్ గురి కాకుండా ఉంటుందని, మరణాల శాతం కూడా తగ్గుతుందన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని రెండు సంవత్సరాల వరకు పిల్లలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుటుందన్నారు. అనంతరం తల్లిపాల వారోత్స వాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మల్లీశ్వరీ, అంగన్‌వాడీ టీచర్స్ శోభరాణి, వనమ్మ, వసకుమారి, సోనీ, అశా వర్కర్స్ లక్ష్మి, రమణ, గర్భవతులు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక తీజ్ పండుగ

: బొక్క జైపాల్‌రెడ్డి

**బీబీనగర్, ఆగస్టు l ప్రభాతవార్త** గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని బీబీనగర్ మండల రైతు బంధు సమితి మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి తండాలో గురువారం తీజ్ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఏడాది శ్రావణమాసంలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, గిరిజన ఆచారాలు, పండుగలు సాంప్రదాయాల్లో ప్రత్యేకంగా ఉంటాయన్నారు. గిరిజన యువతీ, యువకులు, మహిళలు అభ్యున్నతి భక్తి శ్రద్ధలతో ఆనందోత్స వాల మధ్య జరుపుకునేదే తీజ్ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డీఎస్‌యూ జిల్లా కన్వీనర్‌గా పెరిక సురేష్‌మహారాజ్

హాలియా, ప్రభాతవార్త అగస్టు 1:



ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా పెరిక సురేష్‌మహారాజ్ నియామక మయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో నల్లగొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో పెరిక సురేష్‌ను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన డాక్టర్ విశారధన్ మహారాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేసి విద్యార్థుల పట్ల నిరంతరం కృషి చేస్తూ వారికి అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ తలారి లింగయ్యమహారాజ్, సుభాష్, చరణ్, యశ్వంత్, లోకేష్, కిరణ్, దిలీప్, విజయ్, చిన్ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నిడమనూరు, అగస్టు 01, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ధర్మారపు మనోహర్‌కు యాక్సిడెంట్‌లో గాయాలై చెయ్యి కాలు, విరగడంతో తోటి మిత్రులు పగిళ్ల నాగయ్య, గిరి, కృష్ణ, సతీష్, దుర్గ, చిన్ని, నాగరాజు, వెంకన్నలు నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు అధ్వర్యంలో రూ. 20 వేలు, 50 కేజీల బియ్యాన్ని గురువారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తోటి మిత్రుడికి డ్రైవర్లు అండగా ఉండటం చాలా సంతోషకరమన్నారు. ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం డీసీఎం డ్రైవర్లు ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## వర్థంతి కార్యక్రమానికి హాజరైన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

నిడమనూరు, అగస్టు 01, ప్రభాతవార్త:



సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగసాయిరెడ్డి కోడలు లహరి ప్రథమ వర్థంతి కార్యక్రమానికి గురువారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో అమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు యడవెల్లి వల్లభారెడ్డి, అంకతి సత్యం, లింగారెడ్డి, కొండా శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, మల్లయ్య, అంకతి వెంకటరమణ, బైరెడ్డి వెంకటరెడ్డి, వెంకట్రామలు, నూకల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మజ్జిగపు వెంకట్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సంకూరి రాంబాబు, మెరుగు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాచం కృష్ణమూర్తి వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమాలను నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు అన్నారు. కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి వేడుకలను స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో గురువారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు సాగించిన పోరాటాలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, బండారు నర్సింహా, పల్లె మధుకృష్ణ, బొడ్డు అంజిరెడ్డి, యాట బాలరాజు, జక్కిడి రమణారెడ్డి, తిగుళ్ల శ్రీనివాస్, బోయ యాదయ్య, సాలయ్య, ప్రకాష్, జక్కిడి అంజిరెడ్డి తదితరులున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నల్లగొండ అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త :



ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఖునీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. ఇటీవల పార్లమెంటులో పత్రికా ప్రతినిధుల విదులకు ఆంక్షలు విధించడం ద్వారా తమ నియంతృత్వాన్ని మరోసారి ప్రదర్శించినటూ విమర్శించారు. ఫోర్త్ పిల్లర్ ఆఫ్ ది డెమోక్రసీ అని పత్రికా రంగాన్ని ఇలాంటి ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వము, ప్రతిపక్షం, ప్రజలకు మధ్యన వారధి పత్రిక రంగం గలదన్నారు. ప్రింటఖ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను ఒక హాల్‌లో పరిమితం చేసే వార్తలు సేకరించుకోమనడం సబబు కాదన్నారు. పార్లమెంటులో న్యూస్ సేకరణకు అడ్డు తగలడం రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించడమేనని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి పార్టీకి సీట్లు తగ్గించి ప్రజలు తగిన శాస్తి చేశారని విమర్శించారు. ఇటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే నియంతృత్వ ప్రభుత్వ చర్యలను మేధావులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు తీవ్రంగా వ్యతిరేకించవాని కోరారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం : జిల్లా విద్యుత్ అధికారి శ్రీనాధ్

బీబీనగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని జిల్లా విద్యుత్ అధికారి ఇడుకుడి శ్రీనాథ్ పేర్కొన్నారు. బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల మేరకుగురువారం విద్యుత్ వినియోగ దారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేరుగా విద్యుత్ వినియోగదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు. ఏదైనా సమస్యల ఉత్పన్న మైనప్పుడు తమ సిబ్బందికి తెలిపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, ఎడి ఆర్.కృష్ణయ్య, మండల విద్యుత్ అధికారి దాచెపల్లి మనోహర్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు



**బీబీనగర్, ఆగస్టు l ప్రభాతవార్త** సుప్రీంకోర్టులో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా బీబీనగర్ మండలంలో ఎమ్మార్పీ ఎస్ ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. బిఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు గార్ల పూలమాలలకు పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నరసింహారావు, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, గోస్కొండ సంజీవరావు, సోమవారం శారద చంద్రయ్య, శంకరయ్య, పెరుమాండ్ల అమరేందర్, మద్దూరి అంజయ్య, బక్కన దేవదాసు, రక్తాని కృష్ణ, పొట్ట నవీన్, చిలకమర్రి బసవయ్య, చిన్నగల్ల అశోక్, ములగరం పాండు, పొట్ట మహేష్, మంద బాలస్వామి, దేవరకొండ శ్రీనివాస్, మంచాల నరహరి, పొట్ట విజయ్, మీసాల బాలరాజు, మంచాల నరసింహా, ముగిపాక సత్తయ్య, పొట్ట నరసింహారావు, వెంకటేశం, కాడిగళ్ల బాబూరావు, మంద ఉప్పలయ్య, బాషపాక మల్లేశం, కాడిగళ్ల సురేష్, గోపి లక్ష్మణ్, మంద శ్రీశైలం, చినగల్ల నర్సింగ్‌రావు, ముగిపాక జంగయ్య, పి.జంగయ్య, మహేందర్, మహేష్, స్వామి తదితరులున్నారు.

# నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే విజయవంతం

...ఉపాధ్యాయుల పాత్ర కీలకం

...స్టేట్ అబ్జర్వర్ వాణి

<u>నాంపల్లి,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లిలో నిర్వహించిన హైస్కూల్ స్థాయి నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాలకు సంబందించిన ఉపాధ్యాయులకు నిర్వహించిన తెలుగు సబ్జెక్టుపై నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కార్యక్రమాన్ని గురువారంస్టేట్ అబ్జర్వర్ వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే విజయవంతం కావడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉండాలని అన్నారు. కాంప్లెక్స్ నిర్వహణపై సంతోషం వ్యక్తం చేశారు. కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నవంబర్‌లో నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేను ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయుడు తమతమ పాఠశాలలో విజయ వంతం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో గురువారావు మాట్లాడుతూ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రోగ్రాంలో శిక్షణలో పాల్గొంటున్న ప్రతి ఉపాధ్యాయుడు



తమ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి ప్రతిభ వెలికితీసేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌పి సుధీర్‌బాబు పాల్గొని మాట్లాడుతూ కాంప్లెక్స్ తెలుగు సమావేశం చక్కటి వాతావరణంలో నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు బి.దామోదరచారి, కె.కృష్ణారెడ్డి, మూడు మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావును శాలువాతో సన్మానించారు.

## ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం



...ఫౌండేషన్‌వారి ఎనిమిదవ నెల సరుకుల పంపిణి

<u>చండూరు,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి చేయాలనే లక్ష్యంతో టస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణి" కార్యక్రమం చేపట్టి గత 7 నెలలుగా నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 8వ నెల నిత్యావసర సరుకుల పంపిణిని స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్‌పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్, గాంధీజీ విద్యాసంస్థల ఉపాధ్యాయుల చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకుంటున్న గాంధీజీ ఫౌండేషన్‌ను అభినందించారు. భవిష్యత్తులో పేదలకు మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ , టస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పాలకూరి కిరణ్, కృష్ణయ్య, ఆనంద్, వెంకటేశ్వర్లు, వెంకన్న, శివప్రసాద్, మణి శంకర్, లింగస్వామి, ఆంజనేయులు, నాగరాజు, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

..వింజమూర్ కృష్ణ మాదిగ

<u>చింతపల్లి,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తూ గొప్ప తీర్పు ఇచ్చిని న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూర్ కృష్ణ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కృష్ణమాదిగ హాజరై మాట్లా డుతూ 50 ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించిందన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించిందని, ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందన్నారు. దళితులందరికీ ఇది పండుగ రోజని ఎస్సీ



వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఉప కులాల తరుపున నరేంద్రమోడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఏసు మాదిగ, వింజమూరు రవి, డవలయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, వింజమూరు కృష్ణ, యాదయ్య, నాగయ్య, నరసింహ, నల్ల శంకర్, ఎర్ర వెంకటయ్య భాస్కర్, ఆంజనేయులు, ఆరెకంటి జగన్, శ్రీశైలం, రాకేష్, సైదులు, హరీష్, మొగలి, శేఖర్, ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

...బిఆర్ఎస్ నాయకులు

<u>చండూరు,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>




బిఆర్ఎస్ పార్టీ మహిళా శాసన సభ్యులు సబిత ఇంద్రారెడ్డి ,సునీత లక్ష్మారెడ్డిలపైముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చండూరు చౌరస్తాలో గురూరం సిఎం దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవ స్థానం ఉందన్న సోయి లేకుండా ఆడ్డబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ మాజి అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, సింశెట్టి శ్రీధర్‌బాబు, చండూరు మున్సిపాలిటి వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ, పున్న సైదులు, భూతరాజు వెంకన్న, చొప్పరి దశరథ, ఎండి అబ్దుల్, గండూరి నగేష్, ఇరిగి రామన్న, రాపోలు జగదీష్, ఇడుకోజు నాగరాజు, జగదీష్, జోరిగల వెంకన్న, గణేష్, పులిజాల యాదయ్య, బోయపల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

<u>చండూరు,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ 9,11,500 చెక్కులను చండూరు మున్సిపాలిటీలోని లబ్దిదారులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ వైస్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్‌పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్‌గౌడ్, కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, జిల్లా నాయకులు కల్మికొండ జనార్ధన్, రామ్మూర్తి, కల్లెట్ల మారయ్య, భూతరాజు వేణు, దశరథ, ఐతరాజు మల్లేష్, గండూరి జనార్ధన్, రంగన్బాయ్ వెంకన్న, నవిరాల రాజు, లక్ష్మణ్, ఇరిగి వెంకటేశం, శివ, చరణ్, అశోక్, శంకర్, పాల్గొన్నారు.

## దళిత జాతిపిత మందకృష్ణ మాదిగ

<u>మర్రిగూడ,1ఆగష్టు,ప్రభాతవార్త:</u>




ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ దళితుల జాతిపిత అని నామాపురం తాజా మాజి ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్ అన్నారు. గురువారం మండల కేంద్రం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ కులాల హక్కుల సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. దళితులలో ఉన్న అసమానతలు రూపుమాని ఆర్థికాభివృద్ధి సాధించాలనే తపనతో సంవత్సరాలుగా ఎన్నో త్యాగాలను చేసి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడని ,అదేవిదంగా వర్గీకరణ కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో పలుమార్లు తీర్మానం చేసి కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. వర్గీకరణకు పోరాడి సాధించిన మంద కృష్ణ మాదిగకు ,గత పదేళ్లుగా సహాయ సహకారాలు అందించిన మాజి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మాదిగ ఉపకులాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులాలు ఐక్యత కోసం మంద కృష్ణ నాయకత్వంలో ఇక ముందు కూడా నడుస్తామని స్పష్టం చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం;గడ్డం యాదగిరి



**రామన్నపేట, ఆగస్టు। ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ ఎస్సీ 57ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అద్యక్షులు గడ్డం యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎస్సీల హక్కుల కోసం పోరాడుతూ ఢిల్లీవరకు వెళ్ళి సుప్రీంకోర్టునే ఆశ్రయించి అక్కడ విజయం సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. సుప్రీంకోర్టు వరకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాటసమితి ఢిల్లీ వరకు వెళ్ళి తన పాత్ర కీలకంగా పోషించి సాధించుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉపకులాల ఉద్యమాన్ని గురి ్తంచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన కృతజతలు తెలియజేస్తూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఉపకులాల జనాభా ఆధారంగానే వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ



*కేతేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:*

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు రూ. 2500 పెంచాలని ప్యాకెటన మనీ రూ. 1500 ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్‌పైన అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ గారు తెలిపారు. కేతేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ సమస్యలపై ఈరోజు అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటపాక కృష్ణ మాట్లడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ మనీ డబ్బులు వెంటనే ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న మెనూ సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరియైన పోషకాహారాన్ని సమయానికి అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోమల నివారణకు దోమతెరలు కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కదుతున్నాయని విద్యార్థులు సర్వేలో వారి బాధను వెళ్లబుచ్చారు. అన్ని రకాల వమెటిరియల్స్‌ను ఆట వస్తువులను తక్షణమే పభ్రుత్వం అందించాలన్నారు. పత్రిరోజు హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్, రైస్ కిచిడి మాతమ్రే పెడుతున్నారని కనీసం ఇడ్లీ, పూరీ, వడా వంటి టిఫిన్లకు పేద విద్యార్థులు నోచుకోవడం లేదని పభ్రుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యకమ్రంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి వంగూరు వెంకన్న, గోలి యల్లయ్య, పెరిక మల్లయ్య పాల్గొన్నారు.

# వ్యవసాయ బావుల వద్ద మోటార్ వైర్ల చోరీ



*చిట్యాల రూరల్, ఆగస్టు1 , ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పలువురు రైతులకు చెందిన వ్యవసాయ బావుల వద్ద బోరు మోటార్లకు సంబంధించిన వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన బుదవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక రైతులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రైతులు వ్యవసాయ పనులు నిమిత్తం రోజు మాదిరిగానే గురువారం ఉదయం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేసరికి బోరు మోటార్లకు ఉన్న వైర్లు కత్తిరించి కనిపించడంతో చోరీ జరిగిందని గుర్తించారు. సుమారు 25 మంది రైతులకు సంబంధించిన మోటార్ రాగి వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించుకొని వెళ్ళినట్లు బాధిత రైతుల తెలిపారు. ఒక్కో రైతులకు సుమారు రూ. 4వేల నుండి రూ. 5వేల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. గతేడాది ఆగ్రామంలో ఆరుగురు రైతులకు సంబంధించిన వ్యవసాయ బావుల వద్ద మోటార్ స్టార్టర్లను ధ్వంసం చేసి రాగి తీగలు చోరీ చేసిన ఘటన పాఠకులకు విధితమే. ఈ ఘటనపై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో రైతుల ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసు కోవాలని రైతులు పోలీసులను కోరారు. జవాజి లింగస్వామి, బత్తుల నర్సింహ్మా గౌడ్, భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, దోర్నాల రామచంద్రం, బొడిగె బాలరాజు, బండ అంజయ్య, గోపగోని రామదాసు, బొడిగె వెంకటేష్, గోపగోని అచ్చయ్య, గోపగోని శెట్టయ్య, రెడపాక స్వామి పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై మాట్లాడిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ 01 ప్రభాతవార్త*



దశాబ్దాల మాదిగ ఉపకులాల ఆకాంక్ష వారి డిమాండ్లను నెరవేరుస్తూ వారి పోరాటాన్ని సుప్రీంకోర్టు గుర్తిస్తూ గొప్ప తీర్పునిచ్చిందని దానిని నేను స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్య మంత్రి, ఈ ప్రభుత్వం మాదిగల పక్షపాతిగా ఉందని, మాదిగల కమ్యూనిటీ కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం మా జాతి అదృష్టం. ఒకనాడు తెలంగాణలో మాదిగ రిజర్వేషన్ ఉద్యమం నడుస్తున్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజఖేర్‌రెడ్డి మద్దతు నిలిచారు. నాడైనా నేడైనా మాదిగలను ముందుండి నడిపించింది కాంగ్రెస్ పార్టీనే. మాదిగ ఉద్యమాన్ని చీల్చింది రాజకీయంగా వాడుకుంది బిఆర్ఎస్ పార్టీనే. బిఆర్ఎస్ పార్టీ అంటేనే దళిత వ్యతిరేక పార్టీ. భట్టి విక్రమార్క అన్న ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతగా ఉంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుంది. ఆనాడు ఇందిరాగాంధీ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు భూములు, రిజర్వేషన్లు మాదిగలకు అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మా ముఖ్యమంత్రికి దళితుల పక్షాన ధన్యవాదాలు.

## మూసీ 10వ డిస్ట్రిబ్యూటరీ వద్ద కోతకు గురైన కాల్వకట్ట

*కేతేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:*



కేతెపల్లి మండలంలోని చీకటిగూడెం శివారులో మూసీ ప్రాజెక్టు ప్రధాన కుడి కాలువ పదో నంబర్ డిస్ట్రిబ్యూటరీ పైప్ పగిలి పెద్ద గుంత ఏర్పడింది. దీంతో ఆయకట్టు నీరందక పోవడంతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. డిస్ట్రిబ్యూటరీ పైప్ పగలడంతో కాల్వకట్లపై ఉన్న మట్టి కుంగి పెద్ద గాతు ఏర్పడింది. దీనికి మరమత్తులు చేకపోవడంతో క్రమక్రమంగా పెద్గఆ మారింది. డిస్ట్రిబ్యూటరీ కాల్వకు నీరందించే పైప్ పగిలి మట్టితో పూడిపోయింది. దీంతో తమ భూములకు సాగు నీరందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాల్వకట్టపై గుంత ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ట్రాక్టర్లతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు గుంత వద్ద ఎప్పుఉడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాల్వకట్టపై ఏర్పడిన గుంతను మూసీ డిస్ట్రిబ్యూటరీ మాజీ ఛైర్మన్ కోట వెంకటేశ్వరావు గురువారం పరిశీలించారు. మూసీ అధికారులు స్పందించి డిస్ట్రిబ్యూటరీ పైప్‌కు మరమత్తులు చేయించి గుంతను పూడ్చి వేయాలని కోరారు.

## చేనేతల సమస్యల పట్ల ఎమ్మెల్యే ప్రసంగించడం హర్షణీయం

*రామన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త*

మండలంలోని బోగారం, సిరిపురం, వెల్లంకి, మునుగోడు, పోచంపల్లిలో ఉన్న చేనేత కార్మికుల జీన స్దితిగతులపై స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో ప్రసంగించడం హర్షణీయమని మండల వీవర్‌సెల్ ప్రధాన కార్యదర్శి గోశిక వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఎమ్మెల్యేను కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రేస్ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్, పద్మశాలి సంఘం అద్యక్షులు కోడి పాండునాధ్, రాపోలు గణేష్ ఉన్నారు.




## బచ్చుపల్లి గంగాధర్‌రావుకు శుభాకాంక్షలు

*నకిరేకల్ 01 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజీఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు జన్మదిన వేడుకల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మురారిశెట్టి కృష్ణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డు సమస్యలను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్

*నకిరేకల్ 01 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని 4వ వార్డు సంతోష్‌నగర్ నారాయణరెడ్డి ఫంక్షన్‌హాల్ ప్రాంతంలో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, నకిరేకల్ మున్సిపల్ ఏఈ గౌతమ్‌తో కలిసి పర్యటించి వార్డులో బురదమయమైన కాలనీ రోడ్లను, డ్రైనేజీ కాలువలు, వార్డులో ఉన్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ గురువవారం పర్యవేక్షించారు.

## కాసర్ల రాజును పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి పుష్ప

*చిట్యాల రూరల్, ఆగస్టు1 , ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కాసర్ల రాజుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. దీంతో ఆయన ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. గురువారం ఆ గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప ఆయనను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. వైద్యులు సలహాలు పాటిస్తూ పూర్తిగా కోలుకోవాలని ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ, చెరుకు స్వామిగౌడ్, బండ లింగస్వామి, అంబాల ప్రవీణ్, నక్కర్తి శ్రీను, బొడిగె రామకృష్ణ, చెరుకు వెంకటేష్, బడే రవి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మోతె,1ఆగస్టు,ప్రభాతవార్త:

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు పెరిగిపోయాయని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో సైబర్ నేరాలు,గంజాయి,డ్రగ్స్ మత్తు మందులపై పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,గంజాయి,డ్రగ్స్ మత్తు మందులు గుట్కాలపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో చదువుకునే విద్యార్థులు,యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని అన్నారు.బ్యాంక్ ఖాతా,ఎటిఎం,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని,మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని,వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలన్నారు.వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్‌లలో వచ్చే బ్లూ లింకులను క్లిక్ చేయవద్దన్నారు.యువత చెడు వ్యసనాల బారిన



పడవద్దని,ఎవరైనా గంజాయి,మత్తు మందులకు సంబందిన సమాచారం తెలిస్తే పోలీస్‌వారికి సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం పోలీస్ కళా బృందం వారు సాంస్కృతిక పాటతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ రామనరసయ్య, హోంగార్డు యువరాజు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,కృష్ణచారి, నాగార్జున,పాఠశాల కరస్పాండెంట్ జానిమియా,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్



హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త:

సీజనల్ వా ్యధుల ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్ అన్నారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు లక ్ష్మవరం గ్రామాలను ఆయన ఈరోజు సందర్శించారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో డెంగ్యు నియంత్రణకు సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు డ్రై డే గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు, తొట్లలో, ఓవర్ హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలు అమర్చాలని, ప్రతి ఒక ్కరు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చున్నారు. ఈ కార్య క్రమంలో డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కోటాచలం, డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ నిరంజన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నజియా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఏఎంవోమోతీలాల్‌నాయక్, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాసరాజు, రామకృష్ణ, సూరి, సిహెచ్‌వో పద్మ, పిహెచ్ఎన్ నూర జ్హాన్ బేగం, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి పరిస్థితులకు తగినట్లుగా ఆధునిక సాంకేతిక పద్ధతులలో ఉపాధి శిక్షణ అందించాలి

## -జిల్లా కలెక్టర్



ఆలేరు ప్రభాతవార్త:

నేటి పరిస్థితులు తగినట్లుగా ఆధునిక సాంకేతిక పద్ధతులలో శిక్షణ అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జంగడే సూచించారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఐటీఐ ఆకస్మికంగా సందర్శించారు. ఐటిఐ శిక్షణ సంస్థలో కోపా, డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, మెకానిక్, టర్నర్, వెల్డర్ ట్రేడ్‌లలో శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. వివిధ ట్రేడులలోని ట్రైనీలకు గల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని ఉపాధి అవకాశాల గురించి ప్రిన్సిపాల్ హరికృష్ణ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ బిల్డింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. టీజీఐఐసీ ఇంజనీర్లతో మాట్లాడారు. అక్టోబర్‌లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని వారికి సూచించారు. అనంతరం ఆలేరు మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను, సిక్ రిజిస్టర్, పేరెంట్స్ విజిటింగ్ రిజిస్టర్‌లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం వంటలను చేస్తున్నారా, నాణ్యమైన ఆహారం, వసతుల పట్ల ఆరా తీశారు. విద్యార్థినులతో ఆయన కలెక్టర్ ముచ్చటించారు. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థినులతో రీడింగ్ చేయించారు. వర్షాకాలం కాబట్టి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రిన్సిపాల్ జి.లలిత, వార్డెన్ సయ్యదా ముస్కినా, సిబ్బంది అంజుమ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

ఆషాడమాసం చివరి గురువారం కావడంతో రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం సాయంత్రం శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఉదయం దీపారాధన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా సాయంత్రం కాగడ హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త:




తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగా ్యనికి అమృతమని నేరేడుచర్ల ప్రాథమిక కేంద్రం వైద్యాధికారిణి పున్న నాగిని అన్నారు. ఆగస్ట్ 1 నుండి 7వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, గర్బిణీ స్త్రీలకు తల్లిపాల ఆవశ్యకతపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి రక్ష అని పేర్కొన్నారు. బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని న్యూమోనియా, నీళ్ల విరోచనాలు, ఊబకాయం, మధుమేహం, అలర్జీలు రాకుండా కాపాడుతాయన్నారు. తల్లి బిడ్డల అనుబంధం కూడా పెరుగుతుందని, బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాని, గర్భిణీలకు ఎలా పట్టించాలో తెలిపారు. తల్లిపాలు ఇచ్చే విధానం గురించి ప్రతి గర్భిణీకి అవగాహన కల్పించారు. పాలివ్వడం వల్ల తల్లులకు గర్భాశయ, రోమ్ము క్యాన్స ర్లు రాకుండా కాపాడుతాయని, గర్భాశయం సాధారణ స్థితికి రావడానికి, వెంటనే గర్బం రాకుండా కూడా తోడ్పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి, ఎంపిహెచ్ఎస్‌లు ధనమ ్మ, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పుష్పావతి, జిఎం.నర్స య్య, వెంకటరమణ, ఎస్.ఉపేంద్ర,సరిత, గర్భిణీలు రేణుక, గౌతమి, వెంకటమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ పోరాటం గెలిచింది

## సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల సంబరాలు



మోతె,1ఆగస్టు,ప్రభాతవార్త:

వర్గీకరణపై సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇవ్వడంతో ,ఆ తీర్పును తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటామని ప్రకటించడంతో గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మాదిగ ఉప కులాలకు చెందిన యువతి యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు మారపంగు రామాంజనేయులు మాట్లాడేతూ సుమారు 30 ఏళ్లుగా మాదిగల ఆత్మగౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాడి మాదిగల ఏబిసిడి వర్గీకరణ సాధించడం కోసం సాగించిన పోరాటం అనేక అవమానాలు,అపనిందలు మోసిన మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో శక్తి వంచన లేకుండా ఉధ్యమానికి తమ వంతు మద్దతు ప్రకటించి అమరులైన మాదిగ అమరులకు ఈ గెలుపు అంకితం చేస్తున్నామన్నారు.రాబోయే తరాలు ఎమ్మార్పిఎస్ ఫలాలు అందుకొని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి రావాలని కోరారు. మాదిగ సోదర సోదరీమణులు ఇక మీదట మనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు జిల్లాపెల్లి లెనిన్‌మాదిగ,మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్ బొర్రా మధుసూదన్ మాదిగ,యంజెఎఫ్ మండల అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్,ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి విక్రమ్‌మాదిగ,జిల్లపల్లి శివకృష్ణ,ఉప్పుల సైదులుమాదిగ,మండల ఉద్యోగ సంఘం నాయకులు ఒగ్గు జనార్ధన్,రామ్ డేవిడ్,గురజాల లింగగరాజు, కాంపాటి శ్రీను దర్శకత్వంలో గురజాల యలందర్,గోవర్ధన్,రాజు,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



-మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి
-సంపద వనాల పర్యవేక్షణ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం
-ఎపీఓ, టీఎలకు షోకజ్ నోటీసులు
-జిల్లా కల్టెర్ తేజస్ నంద్ లాల్ పవార్



*నడిగూడెం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):*
నడిగూడెం నాగార్జునసాగర్ ఎడమ కాల గట్టుపై ఏర్పాటు చేసిన సంపద వనాలను కలెక్టర్ ఆకస్మికంగా గురువారం సందర్శించారు. వాటి నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలకు ఎక్కడ నీరు పెట్టినట్టుగా కనిపించడం లేదని, నిర్వహణ సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ పి.సురేష్, ఈసీ శ్రీనివాసరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద వనాల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన ఈ దుస్థికి వచ్చిందని ఎంపీడీవో సయ్యద్ ఇస్మాయేల్ మందలించారు. సంపదమానాల నిర్వాణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విదులపట్ల నిర్లక్ష్యం వేయించినందుకు ఏపీఓ శ్రీనివాస్, టీఏ సురేష్‌కు కలెక్టర్ షోకాజ్ నోటీసు ఇవ్వమని ఏఓకు ఆదేశించారు. విధుల హాజరవుతున్న డాక్టర్ టి.విద్యాసాగర్‌ను కలెక్టర్ ఇప్పుడు సమయం ఎంత అయింది మీరు ఎన్ని గంటలకు విధులకు వస్తున్నారని తన గడియారం వైపు చూస్తూ మందలించారు. అనంతరం నడిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నడిగూడెంలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ ఫెర్టిలైజర్స్ షాప్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిల్లులను పరిశీలించారు. తదుపరి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతు వేదికను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతు వేదిక ఆవరణలో పిచ్చి మొక్కలతో ఉన్న స్థలాన్ని పరిశీలించి వాటిని శుభ్రం చేసి మొక్కలు నాటాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ తెలిపారు.




## ఎమ్మార్పీఎస్ క్షీరాభిషేకం

*నడిగూడెం,ఆగస్టు01,(ప్రభాతవార్త):*



షెడ్యూల్ కులాల ఎబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో మందకృష్ణమాదిగ ఫ్లెక్సీకు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా విజయం సాధించినట్లు మండల ఎంఎస్పీ అధ్యక్షుడు మిట్టగనుపుల మోషె అన్నారు. మాదిగలు ఐక్యంగా ఉద్యమించి సమస్యను పరిష్కరించారని అనుకున్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు ఫలితం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నవీన్‌కుమార్, ఏపూరి సుధీర్, పాతకొట్ల శ్రీనివాస్, బాజాల సతీష్, ప్రవీణ్, గురవయ్య, రాజా, నాగార్జున, నాగేశ్వరరావు, ప్రకాష్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెరిక హాస్టల్ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ (ప్రభాతవార్త):*



ఈనెల 4న పట్టణంలో జరగనున్న పెరిక హాస్టల్, కళ్యాణమండపం 43వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు విద్యార్థుల అవసరాల దృష్ట్యా దాతల సహకారంతో హాస్టల్ నిర్మాణం జరుపుకున్నామని తదనంతరం అదే స్థలంలో కళ్యాణ మండపం నిర్మించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచామన్నారు. ఇదే హాస్టల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు ప్రయోజకులయ్యారని గుర్తు చేశారు. 43వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పెరిక సంఘం నేతలు, నిర్మాణ దాతలు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్, జిల్లా కోశాధికారి బత్తిని, కృష్ణమూర్తి, పాయిలి కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రావు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అరెస్టు

*నడిగూడెం,ఆగస్టు01, (ప్రభాతవార్త :*



మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసేందుకు వెళ్తున్న ఉపాధ్యాయులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్‌ను 2013లో ప్రారంభించి నేటి వరకు బదిలీలు, పదోన్నతులు చేయడం లేదని ఉపాధ్యాయులు అన్నారు. పాత జోన్ల ప్రకారం నియామకాలు చేయడంతో దూర ప్రాంతంలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. పలుసార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికి సమ్యాస్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికై మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ధర్నాకు వెళుతుండడంతో ముందస్తుగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచికతుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, వీరబాబు, శ్రీనివాస్, సిరాజ్ ఉన్నారు.

## ఎస్సీల ఏబిసిడి వర్గీకరణతో అనగారిన వర్గాలకు ప్రయోజనం

*కోదాడ (ప్రభాతవార్త):*
ఎస్సీ వర్గీకరణపై 27 సంవత్సరాల సుదీర్ఘ పోరాట అనంతరం సుప్రీం కోర్టులో ఏబీసీడీ వర్గీకరణ అమలుపై సంచలన తీర్పు యావత్ ఎస్సీ ఉప కులాలు స్వాగతిస్తు న్నాయని, ఇట్టి తీర్పు రావడానికి పూర్తి బాధ్యతతో నేటి కాంగ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి అభినంద నీయమని నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు పేర్కొఅన్నరు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కోదాడ నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సంబరాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు, గంధం యాదగిరి, గంధం పాండు, గంధం రంగయ్య, బాణాల అబ్రహం, ఉద్యోగ సంఘాల నాయకులు యాతాకుల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



## సంపద వనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*మునగాల (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని కృష్ణానగర్ బారఖత్ గూడెం సంపద వనాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులలో ఉద్యోగులు నిర్లక్ష్యత వ్యవహరించొద్దన్నారు. సంపద వన పెంపకం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సంపద వనంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ భోపాల్ రెడ్డి, ఏపీవో శైలజ, శ్రీధర్, శేఖర్, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కృషి అభినందనీయం

**నడిగూడెం,ఆగస్టుం1,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై 27 సంవత్సరాలు సుధీర్ఘ పోరాటం చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని తీర్పు ఇవ్వడంతో ఎస్సీ ఉపకులాల స్వాగతిస్తున్నాయని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి ఢిల్లీకు వెళ్ళి న్యాయ నిపుణులతో బలమైన వాధనాలు చేసిన నేపథ్యంలో విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టివిక్రమార్క కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు మాదిగ భవిష్యత్తు తరానికి మరో మార్పు అని మాజీ జడ్పిటీసీ బాణాల కవితానాగరాజు అన్నారు. ఉద్యమ స్ఫూర్తి ఎమ్మార్పీఎస్‌కు ఆధర్శంగా నిలిచిందని అన్నారు. ఎన్నో కుటుంబాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీ వెలుగులు నింపుతుందని అన్నారు.

## ఎంపీవోగా విజయకుమారి

*నడిగూడెం,ఆగస్టు01,(ప్రభాతవార్త):*



మండల పరిషత్ అధికారిగా ఈ.విజయకుమారి గురువారం బాధ్యతలను చేపట్టారు. నేరేడుచర్ల మండలం ఎంపీవోగా పనిచేస్తూ బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# నకిలీ విత్తనాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## గిడ్డంగుల సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*





స్థూల జాతీయోత్పత్తిలో కీలక పాత్ర పోషించే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన సేవలు సదుపాయాల్ని కల్పించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుకేతా అన్వేష్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని నందిపాడ్ శివారులో గల రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని గిడ్డంగులను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ తలసరి ఆదాయంలో కొనుగోలు శక్తి కేంద్రీకృతమైన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలపై రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, దిగుబడి మార్కెటింగ్ సౌకర్యాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు.దేశానికి వెన్నెముకైయిన రైతు సంక్షేమం కొరకు పాటుపడాలన్నారు. రైతుల అభివృద్ధి కోసం గిడ్డంగుల సంస్థలను ఎరువుల సంస్థలను పర్యవేక్షించి బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, నల్లగొండ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కోదాటి అనిల్, వ్యవసాయాధికారులు కృష్ణవేణి, సంధ్యారాణి, అదినారాయణరెడ్డి, వినయ్, నాయకులు బత్తుల సాయిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించే వైద్యారోగ్య సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం ఆరోగ్య సిబ్బందితో మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూవ్యవసాయ పనులు ప్రారంభమై గ్రామీణ ప్రజలు ఉదయాన్నే పనులకు వెళ్తున్నారని, ఉదయం 6గంటల వరకే సిబ్బంది విధులకు చేరుకోవాలనిఆదేశించారు. అనారోగ్యం భారినపడిన వారికి ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులు, దోమల నివారణచర్యలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసా రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ ఆందోళన

## మహిళల అధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*

మహిళా ఎమ్మెల్యేల పట్ల సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం బిఆర్ఎస్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి మహిళలు సిఎం దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించిన అనంతరం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు భేషరత్తుగా క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చీకటి రోజని, పరిమాణాలు చూస్తే ఆడబిడ్డలకు గౌరవం, రక్షణ లేదని స్పష్టం అవుతుందన్నారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలేతగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్, ఎండి షెహనాజ్‌బేగం, ఎండి షోయబ్, మహిళా కౌన్సిలర్లు కుర్రా చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత, పెండ్యాల పద్మ, కోదాటి రమా, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు అంజన్‌రాజు, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరాచారి, నరేష్, శ్రీనునాయక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం

## మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*



ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల మాదిగ సంఘాల ప్రతినిధులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద మాదిగ అమరులకు నివాళులర్పించి మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకంచేసి మాట్లాడారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం జరిగిందన్నారు. ఏబిసిడి వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమన్న మంద కృష్ణ ఆకాంక్ష సుప్రీంకోర్టు తీర్పుతో సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంద సైదులు, చిన్నపంగు శ్రవణ్‌కుమార్,ఉబ్బపల్లి రాజశేఖర్, ఊర రామకృష్ణ, దైద వెంకటేశ్వర్లు, ఉబ్బపల్లి ఎల్లయ్య, గూడపూడి శ్రీనివాస్, పోలేపల్లి రాము,అశోక్ రాథోడ్, మోహన్, దైద సాయి,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను అర్హులైన ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ సైదులు తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నైపుణ్య అభివృద్ధిశిక్షణ సెంటర్ ఫర్ నర్సస్ వారు పదో తరగతి విద్యార్హతతో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డొమెస్టిక్‌డేటా ఎంట్రీ ఆపరేషన్, ఇంటర్ అర్హతతో డైలిసిస్ టెక్నీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులు ఆగస్టు 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు రెడ్డికాలనీ పాత ట్రిబియంట్ పాఠశాలలో, సమాచారం కొరకుసెల్: 9848581100,9515651160ను సంప్రదించాలన్నారు.

# 4న రౌండ్‌టేబుల్ సమావేశం

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల వ్యవహారశైలి, విద్యార్థుల తల్లిదండ్రుల పట్టింపులేనితనం ఉపాధ్యాయుల బాధ్యత అనే అంశంపై బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలోఈనెల 4న ఆదివారం ఉదయం 10గంటలకు పట్టణంలోని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనం ఎన్ఎస్‌పి క్యాంపులో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లుఉద్యోగుల సంఘం నాయకులు మాలోతు దశరథనాయక్ తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులతో చర్చించనున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాసైదానాయక్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారులు పట్టించుకోకుండా వాళ్ళ పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడం సరైంది కాదన్నారు. పాఠశాలల్లో తెలుగు హిందీ సోషల్ టీచర్ల ఖాళీలను తక్షణమే జిల్లా కలెక్టర్ పేద విద్యార్థుల శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఆయన వెంటడివిజన్ అధ్యక్షులు జగనాయక్, సుమాన్, ప్రసన్న, సూర్య, అఖిల్, రఫీ, వెంకటేశ్వర్లు, బన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ విద్యార్థిని ఒరాకిల్ స్టాఫ్‌వేర్‌కు ఎంపిక

*మిర్యాలగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆయేషాతఖీ బిటెక్(4వ సంవత్సరం) నీట్ నాగపూర్‌లో సిఎస్‌సి విద్యనభ్యసిస్తుంది. ఇటీవల ఎన్ఐటి రిక్రూట్‌మెంట్‌లోప్రముఖ ఒరాకిల్ ఎంఎన్‌సి స్టాఫ్‌వేర్ డెవలపర్‌గా రూ. 34లక్షల వార్షిక వేతనానికి ఎంపికైంది. ఆమె తండ్రి ఎండి నుసత్అలీ బిసి హాస్టల్ సంక్షేమాధికారిగాపనిచేస్తుండగా తల్లి అజ్మత ఎనిసాబేగం ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయేషాతఖీ మాట్లాడుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు సహకరి ంచినగురువులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిల్ పంపిణీ

## కొత్తబావి గ్రామానికి చెందిన దోమల రాహుల్ 8వ తరగతి విద్యార్థికి సైకిల్ అందజేత

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొత్తబావి గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన మనివర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయంతో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, వాటర్ బాటిళ్లు, స్కెచ్‌లు, స్కేలులు గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన దోమల రాహుల్ అనే విద్యార్థి కొండమల్లేపల్లిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అతడికి సైకిల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధాయులు రమావత్ నాగేశ్వర్‌రావు మాటా ్లడుతూ పేద విద్యార్థులకు చేయూత నివ్వడం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులు చదువుకునే సమయంలో దాతలు



సహకరిస్తే ఉన్నత విద్యఉ అభ్యసించి జీవితంలో స్థిరపడుతారని అన్నారు. విద్యతోనే మనిషి జీవితంలో మార్పు హోదా ఆరి ్ధక స్థిరత్వం వంటివి సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము,మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి,కాట్ల కృష్ణ గౌడ్, వసుకుల కృష్ణ, మామిళ్ల యాదయ్య, పిల్లి కృష్ణ, శేఖర్, పిల్లి కొండల్, మామిళ్ల వెంకటయ్య, ఉప్పల అంజి, నరేంద్రబాబు, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్ ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు న్యాయమైన తీర్పు చారిత్రాత్మకమైనదని ఈ పరిణామం దేశంలోని ఎస్సీ సామాజిక వర్గాలను వివిధ కేటగిరీలుగా విభజించి ఎస్సీలలో ఉండే అన్ని కులాలకు సమానమైన న్యాయం చెందుతుందని అన్నారు. 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ మాదిగల కోసం తెలుగు రాష్ట్రాలలో ఎమా ్మర్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తే ఆ ఉద్యమ పోరాటాల ఫలితంగా ఈ తీర్పు వెలువడింది అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని మాదిగ మాదిగ ఉపకులాలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులైన మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటారని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడికి పాలాభిషేకం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అందుగుల తిరుపత˘య్య ఆధ్వర్యంలో స్థానిక చౌం ˘స్తాలో ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాప ˘కుడు మందకృష్ణ మాదిగ చి త్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తిరుపతయ్య మాటా ్లడుతూ ఎస్సీ వర్గీకరన బిల్లుపై సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయమని అన్నారు. ఇది 30 సంవత్సరాల ఉద్యమ పోరాటానికి ఫలితం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమా ్మర్పీఎస్ ఉద్యమంలో అమరులైన అమరవీరులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీరాములు, పంది శ్రీను, ఎల్లయ్య, వస్కుల విజయ్, వస్కుల భగవంత్, వస్కుల శ్రీను, అందుగుల ముత్యాలు, అందుగుల లింగయ్య, బుదిగపాక కోటయ్య వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



తల్లిపాల వారోత్సవాల భాగంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ తిప్పర్తి రాధ గుడితండాలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇచ్చే పాలు తనువాంతా టీకాల పనిచేస్తుందని పిల్లలకు ఆరు నెలల వకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తరువాత అనుబంధ ఆహారం ఇస్తూ పిల్లలు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. తల్లిపాలు తాగడం వలన పిల్లలకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నవి, తల్లులకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నవి అనే విషయాలు క్లుప్త ంగా తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల బరువులు ఎత్తులు తీసి వారి పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నగేష్, అంగన్వాడీ టీచర్ ఎస్.విజయ, ఎన్.సుశీల గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణితం మెలుకువలు నేర్పించాలి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



ఉన ్నత పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయులు పిల ్లలకు గణితంలో మెలుకువలు నేర్పించి ఉన్నత స్థాయి పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేశ్వర్‌రావు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత స్థాయి స్కూల్ క్లాంపెక్స్ సమావేశం గణిత ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో నేషనల్ అచీవ్‌మెంట్ సరే ్వ న్యాస్ పరీక్షకు సంబంధించిన అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులకు శిక్షణలో వివరించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా కట్టెబోయి శ్రీనివాసులు, డి.బాలాజీలు వ్యవహరించారు.

## సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలి

*మద్దిరాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్పఏ రజాక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సంబంధించిన సమస్యల మీద మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చి, ఆ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయకుండా అటి ్ట సమస్యలను అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్ వివరిస్తున్న సందర్భంగా సమస్యలను పక్కదారి పట్టి ్ంచే విధంగా మహిళ ఎమ్మెల్యేపై అసభ్యంగా మాట్లాడట సీఎం స్థాయికి సంబంధించిన విషయం కాదు అని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తునా ్నం. ఈ సమావేశంలో మదుసూదన్, సూరినేని తిర్మల్‌రావు, సురారపు రాజు, సుంచు అవిలయ్య, రేసు వెంకన్న, గంగవెల్లి రాజేం ద్రప్రసాద్, శిరంశెట్టి వెంకన్న, బుసాని ఉమామహేశ్వర్, బద్దం సంజీవరెడ్డి, అమృతారెడ్డి, మారెల్లి యాకయ్య, ఎస్‌కె.ఫరీద్, రేసు ఉపేందర్, తౌడా భద్రారెడ్డి, వల్లపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఇన్చార్జ్ ఎంపిడివోగా ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

*మోతె,1ఆగస్టు,ప్రభాతవార్త:*



మండల నూతన ఇన్చార్జ్ ఎంపడివోగా ఆంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు.మట్టంపల్లి ఇన్చార్జ్ ఎంపిడివోగా బాధ్యతలు నిర్వహించి మోతె మండలానికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామన్నారు.ప్రజలు సమస్యల పరిష్కారం కోసం నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు.

## మండల ఎంపివోగా సంజీవ

### సీనియర్ అసిస్టెంట్‌గా ప్రసాద్

*పెన్‌పహాడ్,1ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల పంచాయతీ అధికారిగా దాసరి సంజీవ,సీనియర్ అసిస్టెంట్‌గా జి.ప్రసాద్‌గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు.వీరు గతంలో ఆత్మకూర్‌ఎస్ మండలంలో విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీపై విచ్చే శారు. మండలంలో గతంలో ఎం పిఓగా డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న నరేష్ మఠంపల్లికి వెళ్లగా,గతంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన వలియద్ బేగం బదిలీపై సూర్యాపేట జిల్లా పరిషత్‌కు వెళ్లారు.కాగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపివో సంజీవ,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందిస్తామని తెలిపారు.నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన అధికారులకు ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు ,కార్యాలయ సిబ్బంది ,తదితరులు అభినందనలు తెలిపారు.

## కార్యదర్శికి ఘనంగా సన్మానం

*పెన్‌పహాడ్,1ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ కార్య దర్శిగా సేవలు అందించిన సతీష్ బదిలీపై వెళుతున్న సంద ర్భంగా గురువారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్‌కు శాలువా కప్పి పుష్పగ ˘చ్ఛం అందిం చారు. లింగయ్య వ ాట్లాడ˘ుతూ గ్రామంలో కార్య దర్శిగా ప్రతి ఒక్కరికీ అందు బాటులో ఉండి తమ సేవలను అందించారని ,ఉద్యోగికి బదిలీలు తప్పవని ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండాలని,విధి నిర్వహణలో సక్రమంగా బాధ్యలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మీసాల లచ్చయ్య,వార్డు మెంబర్ యాకూబ్,యూత్ నాయకులు లక్కపాక నాగరాజు, పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ధర్నా

వలిగొండ (ప్రభాతవార్త):



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై కక్ష పూరిత వ్యాఖ్యాలు చేసినందుకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి చిట్యాల రహదారి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నిరసన, ధర్నా, రాస్తారోకో చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను లాగి వేస్తుండగా బీఆర్ఎస్ శ్రేణులకు పోలీసుకు వాగ్వివాదం జరిగి దగ్ధ కార్యక్రమాన్ని నిర్మూలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళ పట్ల అలా మాట్లాడం ఎమిటని, మహిళలను ప్రభుత్వం ఏక్కడ గౌరవిస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు మర్యాదతో వ్యవహరించాలని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే చౌరవతోనే ప్రజల హక్కులను పోలీసుల సహకారంతో నీరు కార్చారని మండిపడ్డారు. ప్రజల శ్రేయస్సు కోసం మీరు చేస్తున్న పనులకు మేము సైతం తోడుంటామని, ఇలాంటి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని, బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు, రాస్తారోకోలు, జైలు కేలదం కొత్త ఏమి కాదని, ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను చూస్తున్నారని, రాబోయే ప్రజల్లో కాంగ్రెస్‌కు ప్రజలె గుణపాఠం చెపాతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ శ్రీనివాస్, పడమటి మమత, దేగల పాండరి, పబ్బు స్వామి, పలుసం రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి

ఆలేరు (ప్రభాతవార్త):



మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పీ.సబితమ్మను, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో అసెంబ్లీలో సీఎం రేవవంత్ రెడ్డి అవమానపరిచినందుకు నిరసనగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పే వరకు నిరంతర నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మహిళలకు అగౌరపరిచిన ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు కొనసాగదని, మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, అరుణ, కుత్తటి అంజన్, జుకంటి ఉప్పలయ్య, జెల్లీ నర్సింహులు, కొలుపుల హరినాథ్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పుతో అంబరాన్ని అంటిన మాదిగల సంబరాలు

### -సుప్రీం కోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది
### -సామాజిక న్యాయం వైపు నిలబడింది
### -ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ సంకల్పానికి ఇది నిదర్శనం

భువనగిరి రూరల్, (ప్రభాతవార్త):



జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ వీర్గకరణకు సుప్రీం కోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, నాగారం అజయ్య, బర్రె జహంగీర్‌లు మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి ప్రతిఫలం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని, సామాజిక న్యాయం వైపు నిలబడిందని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని, అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం అని, ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం నుండి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అనుకూలంగా నివేదిక ఇవ్వడంలో ప్రధాన భూమిక పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, హోమ్ మంత్రి అమిత్ షాలకు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకటయ్య నాయుడు, కేంద్ర మంత్రులకు, ముఖ్యమంత్రిలకు, ఈ తీర్పు ద్వారా దీనికి సహకరించిన సబ్బండ వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రతీ ఒక్కరి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంబరాల కార్యక్రమంలో నాయకులు సందేల శ్రీనివాస్, సిర్పంగా శివలింగం, దర్గాయి హరిప్రసాద్, సిర్పంగా సుభాష్, బుగ్గ దేవేందర్, పడిగల ప్రదీప్, కలకొండ రాము, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం: సిడిపిఓ

ఆలేరు (ప్రభాతవార్త):



డబ్బా పాలు వద్దు తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీఓ చంద్రకళ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో వేడుకలు పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలోని జంగాల కాలనీ అంగన్వాడీ సెంటర్‌లో చంటిబిడ్డల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు తల్లి పాలే తాపాలని, డబ్బా పాలు తాపొద్దని సూచించారు. పిల్లలకు తల్లి పాలు ఇవ్వకుంటే భవిష్యత్‌లో పలు నవజాత శిశువులకు తల్లి పాలు అమృతతుల్యమైనవని, ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లి పాలే అన్నారు. హెల్త్ సూపర్వైజర్ పెద్ద లక్ష్మీ మాట్లాడుతూ.. నార్మల్ డెలివరి, ముర్రపాల ఆవశ్యకతను వివరించారు. ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, సావిత్రి, అనురాధ, పుష్పాలత, శారద, సౌమ్య, ఏఎన్ఎంలు ఏ.లక్ష్మి, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, నిర్మల, ఆశాలు సంతోష, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

గుండాల (ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శాసనసభ్యులపై మాట్లాడిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గుండాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి మాట్లాడుతూ.. చట్టసభల్లో మహిళ ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా మాట్లాడిన సీఎం చేసిన వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవడంతోపాటు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్, బండారు శ్రీనివాస్, అట్లరంజిత్ రెడ్డి, జటంగి రాజు, కొమ్మగళ్ళదయాకర్, ఎలగందుల నాగరాజు, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, పరశురాములు, అన్నేపర్తి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల (ప్రభాతవార్త):



మండలంలోని మరిపడిగ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన పానుగంటి సునీల్ కుటుంబానికి సునీల్ చిన్న నాటి మిత్రులు, 2005-2006 బ్యాచ్ మిత్రులు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్, రవి, ప్రభాస్ రాజ్, యాదగిరి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వి.సులోచన మాట్లాడుతూ.. బాలింత స్త్రీలు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని, ముర్రుపాలలో చాలా ఉపయోగాలు ఉన్నాయని, బాలింత తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంధ్యారాణి, అంగన్వాడీ ఆయా కె.మాధవి, ఆశ వర్కర్లు బి.అంబికా, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

మోటకొండూర్ (ప్రభాతవార్త):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతులకు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు సామాజిక మాధ్యమాలలో ఫేక్ లింకులు పెడుతూ ప్రజలను మోసగిస్తూ ఉన్నారని, వాటి నివారణ కోసం ప్రజలను చైతన్యం చేయడానికి మోటకొండూర్ స్థానిక ఎస్ఐ పాండు ఆధ్వర్యంలో పోలీసులు సుదర్శన్ వెంకటేష్‌లు ఫ్లెక్సీలతో ర్యాలీలు చేస్తూ చైతన్య పరుస్తున్నారు. యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుదీర్, పాండు, రవి, చామల బాల్‌రాజు రెడ్డి, రాం నర్సయ్య, లోడే మహేష్, పెద్దాపురం, బాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకా సోమయ్యగౌడ్ అన్నారు. గురువారం సిఐటియు అనుబంధ తెలంగాణ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సర్వ సభ్య సమావేశం సంఘం ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మందికిపైగా కార్మికులు వెల్ఫేర్ సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకొని ఉన్నారని అందులో 10లక్షల మంది కార్మికులకు సభ్యత్వ రెన్యువల్ జరగలేదన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధులను దుబారా ఖర్చు చేయడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. రెన్యువల్ కాని కార్మికులకు లేబర్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పెట్టి వారి సభ్యత్వాలను రెన్యువల్ చేయించి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందేలా చూడాలన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబులు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం తరపున స్థలం కేటాయించి లేబర్ అడ్డాను ఏర్పాటు చేయాలని కోరారు.



వెల్ఫేర్ బోర్డు అధికారులు కార్మిక సంఘాల సమావేశాలను ఏర్పాటు చేసి ప్రతి కార్మికుడు సభ్యత్వం పొందేలా చూసి ప్రమాద భీమా, ఇతర సేవలు పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా జయకృష్ణ, షేక్ ముస్తాఫా, పల్లపు రామకృష్ణ, ఉప్పతల నరేష్, గోవిందు, సాయి, అంజయ్య, వీరస్వామి, పద్మ, నాగేశ్వరరావు, సైదులు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతం

## ఉల్లి ప్రియాంక

మేళ్లచెరువు ఆగస్టు 1 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం 4వ అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలు, పోషణ అభియాన్, తల్లిపాల ఆవశ్యకత, అవగాహన సదస్సులో ఉల్లి ప్రియాంక, లక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలు అమృతంతో సమానమని, ముర్రుపాలలో పోషకాలు మెండుగా ఉంటాయని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపులో తల్లి ముర్రు పాలు పట్టిస్తే సహజ రోగ నిరోధకశక్తి కలిగేలా చేస్తాయని తెలిపారు. ప్రకృతి సిద్దంగా లభించే తల్లిపాలు బిడ్డకు అనేక రకాల మేలు చేస్తాయని, తల్లి పాలలో వివిధ రకాల ముఖ్యమైన పోషకాలు ఉన్నాయని, శిశువు



పెరుగుదలకు ఉపకరించడంతోపాటు అనారోగ్య సమస్యలు రాకుండా బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని వివరించారు. బిడ్డ పుట్టిన మరుక్షణం నుంచి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలన్నారు. బిడ్డకు 7వ నెల నుండి 24వ నెల వచ్చేంత వరకు తల్లిపాలతోపాటు అనేక అనుబంధ పోషకాహారములు ఇవ్వాలని అన్నారు. ఈ సదస్సులో అంగన్వాడీల టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతకు అదిక ప్రాధాన్యత

మేళ్లచెరువు ఆగస్టు 1 ప్రభాతవార్త:

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో గురువారం పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను ఎంపిడివో ఖాజీ అజ్గర్అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను, విష జ్వరాలు అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మురికి కాలువల్లో, ఇండ్లలో, పశువుల కొట్టాల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలను, ఈగలను పూర్తి స్థాయిలో నివారించాలని కోరారు. డెంగ్యు, చికెన్‌గున్యా, టైఫాయిడ్, అనేక వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, పైపుల లీకేజీలను గుర్తించాలని, లీకేజీ ఉన్న చోట నూతనపైపులు వేయాలని కోరారు. కలుషిత తాగునీటి వల్ల డయేరియా, ఫ్లు వంటి వ్యాదులు ప్రబలుతాయని, త్రాగునీరు సరఫరా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.. శానిటేషన్, ప్లాంటేషన్, క్లోరినేషన్ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్యం పనులు,



పల్లె ప్రకృతివనంను, డంపింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ, కామేశ్వరితోపాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం, మత్తు పదార్ధాలను నిషేధించాలి

## పివోడబ్లు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్ధాలను నిషేధించాలని పివోడబ్ల్యు సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన కూడలి వరకు సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ప్రజా సంఘాలైన ప్రగతి శీల మహిళ సంఘం, పిడిఎస్‌యు, పివైఎల్, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యం, మత్తు పదార్ధాలు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ అమ్మడం వల్ల యువత బ్రతుకులు చెల్లా చెదరయ్యాయని, అనేక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నాయి. ముఖ్యంగా యువకులు 15 సంవత్సరాల నుంచి 45 ఏళ్ల వారు మద్యం, మత్తు పదార్ధాలు సేవించడం వలన ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే డ్రగ్స్, మత్తు పదార్ధాలు నిషేధిస్తామని, అదేవిధంగా బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని రేవంత్‌రెడ్డి అనేకసార్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా రాష్ట్రంలో బెల్ట్ షాపులు యధావిధిగా కొనసాగుతున్నాయి. మద్యం ఏరులై పారుతుంది. అదేవిధంగా



గంజాయి, ఇతర డ్రగ్స్ రాష్ట్రంలో విలయ తాండవం చేస్తున్నాయి. వెంటనే బెల్ట్ షాపులను మూసివేసి యువతను గంజాయికి బానిస కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివోడబ్ల్యు హుజూర్‌నగర్‌డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి పావని, శ్యామల, సత్యమ్మ, మరియమ్మ, పివోఎల్ నాయకులు రజాక్, పిడిఎస్‌యు నాయకులు వినయ్, షాకీర్, గోపి, రంగయ్య, మాలాంబి, చెన్నమ్మ, విజయలక్ష్మి, అరుణభాయ్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# కార్పెంటర్స్ సంఘం నూతన కమిటి ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ పట్టణం కార్పెంటర్స్ నూతన కమిటిని గురువారం పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోధూరి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దోజు సూర్య నారాయణచారి, ప్రధాన కార్య దర్శిగా దేశోజు ఉపేంద్రచారి తోపాటు కోశాధికారిగా పాలోజు వీరాచారి, సహాయ కార్యదర్శులుగా శ్రీపాద నర్సింహాచారి, చింతోజు శివ, సూరోజు శ్రావణ్, చికాకుల హరీష్, రాగి శేఖర్,మోత్కూరి సంపత్‌లు, ప్రచార కార్యదర్శులుగా జంగగిరి దుర్గ, రుద్రోజు శ్రీనివాసచారి, చల్లాల శ్రీనివాసచారి, బసవోజు విజయ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, రాగి శ్రీనివాసాచారితోపాటు ముఖ్య నాయకులు తాళ్లూరి అనుమాచారి, శ్రీపాద రంగయ్య, చామర్తి నాగాచారి, బంగారు బ్రహ్మాచారి, వెంకటనారాయణ, శ్రీనివాసాచారి, బసవోజు శంకర్, కేశవరపు బ్రహ్మాచారి, చికాకుల రామ్మూర్తి, లంకలపల్లి నర్సింహాచారి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు గౌరవం ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త:

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు గౌరవం లేకుండా చేస్తుందని బిఆర్ఎస్ మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు వీసం రత్నకుమారి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి అవమానించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ అధినేతగా ఉన్న సిఎంలాంటి వ్యక్తి మహిళను చులకనగా మాట్లాడటం సరికాదని, మహిళ సమాజానికి వెంటనేక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకురాళ్లు దుండిగాల హుస్సేనమ్మ, పొనుగుపాటి ఉష, నూకపంగు లక్ష్మి, గన్నోజు భవాని, వనపరినాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయితీ అధికారిగా హరిసింగ్

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త:



నేరేడుచర్ల మండల పంచాయితీ అధికారిగా జి.హరిసింగ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎంపివో విజయకుమారి నడిగూడెం మండల పంచాయితీ అధికారిగా బదిలీపై వెళ్లగా మోతె మండల ఎంపివోగా పని చేస్తున్న హరిసింగ్ బదిలీపై ఇక్కడకు వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టారు.

# సీఎం దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని అడ్డగించిన పోలీసులు

## ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

## బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సీఎం దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించారు. బీఆర్ఎస్ నాయకులు ఈఎంకు వ్యతిరేకంగా నినదాలు చేశారు. ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పే వరకు ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ ఛైర్మన్ మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, జనార్దన్ రెడ్డి, దేవగిరి, విష్ణువర్ధన్ రావు, ఆంటోని పరమేష్, అరవింద్, నరేష్, మహిళా నాయకులు మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్‌సీను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా చేయాలని, అదే విధంగా పోస్ట్ మార్టం కేంద్రంను ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బీఆర్ఎస్ఎస్)) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోత్కూరులో బీఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన నాయకులు, జిల్లా నాయకులు కలిమేల నర్సింహ్మ, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక బీసీ నాయకులు గంజి రాములు, గుంటి ఆనందం, నాగప్ప, ముత్తయ్య, నరేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిజియోతెరపి డాక్టర్‌ను పరామర్శించిన డాక్టర్

తిరుమలగిరి ప్రభాతవార్త:



ఫిజియోతెరపి డాక్టర్ సురేష్ కుమార్ యాదవ్ ఎంతోమంది పేద ప్రజలకు సేవలు అందించిన మంచి మనసున్న డాక్టర్, లైన్స్ క్లబ్ ద్వారా ఎన్నో ప్రజాసేవలు చేసిన వ్యక్తి, ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ జరిగినది. అతను సూర్యాపేట శ్రేష్ట హాస్పిటల్‌లో వైద్య సేవలు అందుకుంటున్నాడు. వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్న లైన్స్ క్లబ్ లయన్ అధ్యక్షులు సోమేష్, లయన్ సభ్యులు జలగం రామచంద్రన్, లైన్ పేద్మా రెడ్డి, లయన్ శ్రీనివాస్, సుందర్ తదితరులు హాస్పిటల్ దగ్గరికి వెళ్లి పరామర్శించి మానసిక ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

# తల్లిపాలే బిడ్డకు అమృతం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

తల్లిపాలే బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధురమ్మ అన్నారు. మండలంలోని చౌల్లరామారంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని చిన్నారులకు డబ్బా, పాల ప్యాకెట్ల పాలు పట్టించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నిరీక్షణ, కవిత, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఏఎన్ఎం జ్యోతి, ఆశవర్కర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వంశీ ఆత్మహత్య కేసులో నిందితుడని అరెస్టు చేయాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో కొద్ది రోజుల క్రితం మందుల వంశీ(ఏల్లేష్) ఆత్మహ త్యకు కారణమైన ప్రధాన నింది తుడు చిప్పలపల్లి బాలును వెం టనే అరెస్టు చేయాలని కు టుంబీకులు, బ oo ంధువులు గురువారం పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నిందితుడుపై కేసు నమోదు చేసి రెండు నెలల గడుస్తున్నా అరెస్టు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వంశీ ఆత్మహత్యకు కారణమైన బాలుని శిక్షించాలని నినాదాలు చేశారు. నిందితుడిని త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అధికారబలంతో మధ్యలో దిష్టిబొమ్మను పోలీసులు లాకెళ్లారని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డిలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, మాజీ వైస్ ఎంపీపీ బఖిపాక లక్ష్మి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జ మల్లేష్, మెట్టు జానమ్మ తదితరులు పాల్గొన్నారు

# 35వ సారి రక్తదానం చేసిన కురిమేటి నవీన్

మోత్కూర్ ప్రభాతవార్త:

గురువారం నార్కెట్‌పల్లి కామినేని హాస్పిటల్‌లో సూరమ్మ అనే మహిళకు కాలు విరిగింది. ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్‌కి తెలియజేయగానే స్వయంగా వెళ్లి 35వ సారి రక్తదానం చేయడం జరిగింది. అలానే తన మిత్రుడైన కక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీమన్ యాదవ్ 3వసారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించడానికి మా ప్రయతం అని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ రక్తదాన్ని అలవాటుగా మార్చుకోని మనం చేస్తూ మన కుటుంబ సభ్యులతో కూడా రక్తదానం చేపించాలని కోరారు.




# నూతన ఎంపిడిఓగా కె.మారయ్య

నాగారం 01 ప్రభాతవార్త



నాగారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో నూతన ఎంపిడిఓగా కె.మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తిరుమలగిరి మండలంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన దారా శ్రీనివాస్ మునగాలకు బదిలీ అయినట్లు తెలిపారు.

# డిప్యూటి తహసిల్దార్ శ్రీధర్ నాయక్‌కు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు

మేళ్లచెరువు 1 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి చాంగారెడ్డి పద్మ గోవిందరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డితోపాటు పలువురు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిపూ ్యటీ తహసిల్దార్ శ్రీధ ర్ నాయక్‌కు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మహ్మద్ మోషన్ బాబాకు, హెచ్. సుశీలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు నిరుపేదలకు సక్రమంగా అందేలా చూడాలని, అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవా ఉత్సవం

మేళ్లచెరువు ఆగష్ట్ 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం , హారతులు, అభిషేకములు, దత్తాత్రేయస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురే ంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతు బీమా దరఖాస్తులను అందజేయాలి

మేళ్లచెరువు ఆగష్ట్ 1 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈనెల 5వ తేది లోపులో రైతు బీమా పొందుటకు దరఖాస్తులు అందజేయాలని కోరారు. గతంలో రైతు బీమా దరఖాస్తులు అందజేయని వారు, ఈ మధ్యకాలంలో నూతనంగా భూములు ఖరీదు చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన వారు రైతు బీమా దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. పట్టాదా ర్ పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు. రైతులంతా వ్యవసాయ శాఖ కార్యాలయంలో గా నీ, ఉప వ్యవసాయాధికారులకు గానీ, వ్యవసాయశాఖ సిబ్బందికి గానీ వెంటనే దరఖాస్తులను అందజేసి రైతు బీమా పథకం సౌకర్యం పొందాలని కోరారు. ఈ సమావేశంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి ఎస్ఐగా ఊకుర్తి సురేష్

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి ఎస్ఐగా ఊకుర్తి సురేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతకు ముందు పనిచేసిన కె.సత్యనారాయణ జిల్లా విఆర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు సమస్యలేమున్నా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

### ఇచ్చిన హామీలను అమలు చేయాలి - తుమ్మల

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



రైతులకు అండగా ఉండాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఎన్నికల్లో ఇచ్చిన మామీల ప్రకారం వెంటనే ప్రస్తుత సాగుకాలానికి రైతు భరోసా నిధులను వెంటనే జమ చేయాలని సిపిఐఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతురుణ మాఫీలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలు ఏకపక్షంగా అధికారం కట్టబెట్టినందుకు అవసరమైన అన్ని పధకాలకు సంబంధించిన నిధులను విడుదల చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.అదే విధంగా ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, త్వరలో ఈ దిశలో చర్యలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్సార్ వెంకటేశ ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, ఎస్.కె నన్నేసాబ్, కల్లూరి కంఠమహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టు సమాచారం

*కేతేపల్లి, ఆగస్టు1, ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండలో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు వివరాలు బుధవారం సాయంత్రం వరకు ఈ విధంగా ఉన్నాయి. మూసీ ప్రాజెక్టు వాటర్ లెవల్ 645 ఫీట్లు కాగా 642.35 ఫీట్లు నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసిలు కాగా ప్రస్తుతం 3.78 టియంసిల నీరు వచ్చి చేరింది. కుడి, ఎడమ కాలువల ద్వారా 540.27 క్యూసెక్కు నీరు విడుదల అవుతుండగా ఇన్‌ఫ్లో 598.72 క్యూసెక్కులుగా వున్నదని ప్రాజెక్టు ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

## స్మశాన వాటికలో పారిశుద్ధ్యం కొరవడింది

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



కుటుంబ సభ్యుల మరణానంతరం వారికి నిర్వహించే కార్యక్రమాలను చేపట్టడానికి వీలుగా ఉంటే విధంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికల్లో పారిశుద్ధ్యం కొరవడిందని కెవిపిఎస్ ఆరోపించింది.మండలంలోని యల్లారెడ్డిగూడెంలో ఉన్న ఎస్సీ స్మశాన వాటికలో గత కొన్ని నెలల నుండి మురికి నీరు వచ్చి చెట్లు, చొప విపరీతంగా పెరిగి పోయి చనిపోయిన వారికి సమాధి కట్టేందుకు కూడా చోటు లేకుండా పోయిందని దీనిని వెంటనే శుభ్రం చేయించాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దండు నరసింహ, జిల్లా కమిటి సభ్యులు దండు రవి మరియు సభ్యులు గురువారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారి గ్రామ పంచాయితీ కార్యదర్శి నర్రా కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ చేరిన చెత్త చెదారం కారనంగా పక్కనే ఉన్న పాఠశాలలో విద్యార్థులు దోమలు, పురుగులు మరియు విపరీతమైన దుర్వాసనను అనుభవించాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు.కార్యక్రమంలో దండు నాగరాజు, ఎల్లయ్య, తోటకూర స్వామి, పట్ల శివశంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయండి

*చండూరు రూరల్,1ఆగష్టు,ప్రభాతవార్త:*



బిసిల జనాభా లెక్కలు తెలిస్తే రాజకీయ రిజర్వేషన్లు,వాటాల కల్పన జరిగే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బిసి కుల గణన చేపట్టి బిజిల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు మధుయాదవ్ అన్నారు.బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే ఏకక లక్ష్యంతో బిసి సంక్షేమ సంఘం పోరాడుతుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందకు ఈ నెల 7 పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో నిర్వహించే 9 జాతీయ ఓబిసి మహాసభకు బిసి విద్యార్థి యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బసి విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్‌గౌడ్, సందీప్, జగదీష్, శివ, సాయి, వంశి,రవి, విష్ణు, విక్రమ్, పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**నడిగూడెం,ఆగష్టు౦1,ప్రభాతవార్త:** మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో 1,2అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. గర్బిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతను తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీటీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## విద్యార్థులపై కేసులను ఎత్తివేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



డిఎస్సీ పరీక్షల సమయంలో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసి తమకు న్యాయం చేయాలంటూ కోరినప్పటికీ విశ్వవిద్యాలయం అధికారులు స్పందిచక పోవడంతో విద్యార్థులు ముఖ్యద్వారం వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన విద్యార్థులపై విశ్వవిద్యాలయం అధికారుల అండతో సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహ నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించారు. ఇటువంటి కేసుల కారణంగా తమ భవిష్యత్తు పూర్తిగా నాశనమవు తుందని, తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయడంతో పాటు సదరు సెక్యూరిటీ ఆఫీసర్ ను వెంటనే విధులనుండి తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.గురువారం విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసన చేపట్టి మాట్లాడారు.లేనిపక్షంలో విద్యార్థులు ఆందోళణ తీవ్రతరం చేస్తామని మళ్ళీ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతామని అన్నారు.విద్యార్థులతో అసభ్యకరంగా మాట్లాడి వారి మనోభావాలను దెబ్బతీయడానికి అధికారుల అండతో చెలరేగిపోతున్న నరసింహను వెంటనే విధులనుండి తొలగించాలని కోరారు.ఎంజియు ఇంచార్జ్ విసి నవీన్ మిట్టల్ తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మహాత్మాగాంధి యునివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


*చిట్యాల రూరల్, ఆగస్టు1 , ప్రభాతవార్త:*



తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని వైద్యురాలు ఆర్.మాధవి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, వనిపాకల గ్రామాల్లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని పుట్టిన గంటలో ముర్రుపాలు తాగించడం వల్ల బిపి, షుగర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండుటయే కాకుండా మెదడు చురుకుగా ఉంటుందని అవగాహన కల్పించారు. తల్లిపాలతో చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని అన్నారు. ఆయా కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు సిద్దివీర సోమయ్య, ఉప్పునూతల నర్సింహ, హెచ్ఎంలు శ్రీనయ్య చారి, దంతూరి సైదులు గౌడ్, అంగన్వాడీ టీచర్లు మేడి జానకమ్మ, అంజమ్మ, లలిత, ధనమ్మ, ఏఎన్ఎం స్వరాజ్యం, ఫిల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, వివోఏలు సువర్ణ, సత్యనారాయణ, విబికె పద్మ, ఆశాకార్యకర్తలు బర్రె నీరజ, బాకి లక్ష్మి, పుష్పలత, పద్మ, నర్మద, జూనియర్ లైన్‌మెన్ శంకర్, తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండలంలో ప్రజలకు ఉత్తమ సేవలందించడానికి, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని నార్కట్‌పల్లి నూతన ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.ఇటీవలి మండల నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మండల ప్రజల నుండి, వివిధ సంఘాల నాయకుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.గురువారం మండల ఆర్యవైశ్య నాయకులు స్థానిక పోలీసు స్టేషన్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసాపటి కోటేశ్వర్, చల్లా వాసేదేవ్, దాచెపల్లి రవీందర్, దోసపాటి వేణు, బూరుగు జనార్ధన్, బండారు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి మృతదేహానికి ఎమ్మెల్యే సతీమణి పుష్ప నివాళి

*చిట్యాల రూరల్, ఆగస్టు1,ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మిద్దెల మధుసూదన్ గౌడ్ తండ్రి మిద్దెల స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆపార్టీ గ్రామ నాయకులతో కలిసి స్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నావాళులర్పించారు. మృతుడి కుమారుడిని ఓదార్చి, మనోధైర్యం కల్పించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, నాయకులు అంతటి నర్సింహగౌడ్, దుబ్బ కుమారస్వామి, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ, చెరుకు స్వామిగౌడ్, బండ లింగస్వామి, అంబాల ప్రవీణ్ , నక్కర్తి శ్రీను, బొడిగె రామకృష్ణ, చెరుకు వెంకటేష్, బడే రవి, తదితరులు ఉన్నారు.



# నేడు సాగర్ నీరు విడుదల చేయనున్న మంత్రులు

## రైతుల్లో వెల్లి విరిసిన ఆనందం

## వరినాట్లకు సిద్దంగా ఉన్న అన్నదాతలు

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త:





కృష్ణ నదిపరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లోకి సమృద్దిగా నీరు వస్తుండటంతో ప్రభుత్వం ఈనెల 2న శు క్రవారం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదలను ప్రకటించడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గత సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లోకి ఆశించినంత మేరకు నీటి ప్రవాహం రాకపోవడంతో సాగు నీరు విడుదల చేయలేదు. దీంతో ఆయకట్టు రైతులు గత సంవత్సరం వానాకాలం, యాసంగి పంటలను బోర్లు, బావులు ఉన్న రైతులు మాత్రమే సాగు చేశారు. ఈ సంవత్సరం కూడా గత పదిరోజుల క్రితం కూడా ప్రాజెక్ట్‌ల్లోకి నీరు రాకపోవడంతో స్తానికంగా వర్షాలు కురవకపోవడంతో, చెరువులు కూడా నిండకపోవడంతో కరువు పరిస్తితులు నెలకొంటాయని భావించిన రైతులకు ఊహించని విధంగా భారీ స్థాయిలో వర్షాలు కురిసి ప్రాజెక్ట్‌లోకి నీరు రావడంతో నేడు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేస్తారని ప్రభుత్వం ప్రకటించడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు విడుదలతో సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ఎడమ కాలువల పరిదిలో సుమారు 3.3 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఎడమ కాలవ పరిధిలో ఎత్తిపోతల పథకాల కింద ఆయకట్టుకు కూడా సాగవుతుంది. ఇప్పటికే ఆయకట్టు ప్రాంతంలో బావులు, బోర్ల నీటి వసతి ఉన్న రైతులు నారుమడులు పెంచి పొలాలు దున్ని వరినాట్లు పెట్టడానికి సిద్దంగా ఉన్నారు. గత 5 సంవత్సరాల్లో ఆగస్ట్ నెలలో నీరు విడుదల చేయడం మూడవసారి,

# బురదమయం ఆరోగ్యకేంద్రం

నేరేడుచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త:



రోగులకు చికిత్సలు చేసి ఆరోగ్యవంతులుగా వైద్య సేవలు అందించే నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ బురదమయంగా ఉండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. చిన్న వర్షానికే స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చిత్తడి చిత్తడిగా తయారై బురదమయంతో నిండిపోతుంది. ఆరోగ్యకేంద్రం ఆవరణ బురదతో నిండి ఉండటం వల్ల ఆస్పత్రికి వచ్చిన రోగులు, సిబ్బంది అసౌకర్యానికి గురవుతున్నారు. వాహనాలు వచ్చి వెళ్లిపోయే సమయంలో ఆస్పత్రికి వచ్చే వారిపై బురద పడే అవకాశం ఉంది. ప్రతినిత్యం పట్టణం, మండలం నుండి ఈ ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం ప్రజలు వస్తుంటారు. ఆవరణ బురదతో నిండి ఉండటంవలన ఆస్పత్రి లోనికి వెళ్లడానికి పిల్లలు, వృద్ధులు అవస్థలకు ˆరవుతున్నారు. వెంటనే స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు గమనించి ఆస్పత్రి ఆవరణలోబురదమయం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పిఏసిఎస్ బ్యాంకులో అంతా గోల్మాల్

## -లాబాల్లో ఉన్న బ్యాంకును నష్టాల్లోకి నెట్టిన పాలకులు సిబ్బంది

## -క్రాప్ లోన్ పేరుతో రైతులకు ఇచ్చింది కొంత వీళ్ళు కాజేసింది మరింత

## -ధాన్యం కొనుగోలు పేర్లతో అధికంగా ఖర్చులు రాసి కాజేశారని ఆరోపణలు

## -ఫిక్స్డ్ డిపాజిట్ దారులకు చెల్లించినందుకు 10 శాతం కమిషన

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పిఏసిఎస్)లో అంతా గోల్మాల్ జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో గుంతకండ్ల అశోక్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు ఈ బ్యాంకు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో సుమారు రెండు కోట్ల లాభాల్లో ఉందని, అవార్డులు అందుకున్న బ్యాంకు ఇప్పుడు సుమారు కోటిన్నార రూపాయల నష్టాల్లోకి ఎలా వెళ్లిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇందులో గతంలో పనిచేసిన సీఈవో శ్రీనివాస్‌లు రైతులకు ఇచ్చిన రుణాల్లో కొంత చెల్లించి కొంత తాను తీసుకున్నట్టుగా, అధికంగా ఖర్చులు రాసి డబ్బులు కాజేసినట్లు అధికారుల విచారణలో రుజువయింది. ఇదే అదునుగా చూసిన పాలకవర్గం సిబ్బంది కలిసి వీల్లు కూడా బ్యాంకులోని డబ్బులు కాజేసి శ్రీనివాసులు మీదనే నెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బ్యాంకులో రూ.27,15,000 వరకు రుణాలు రైతులకు ఇవ్వకుండా కూడా ఇచ్చినట్లుగా రికార్డులలో నమోదయి ఉంది. రైతులకు ఇచ్చింది మాత్రం రూ.3,59,427 ఇచ్చినట్టుగా రైతుల పేర్ల మీద ఉంది. ఇందులో కొంతమంది రైతులు ఈ బ్యాంకులో అప్పు లేకుండా చేసుకొని వేరే బ్యాంకులో అప్పు పొందారు. గతంలో అప్పు తీసుకున్నట్టుగా బ్యాంకులో పేర్లు ఉండటంతో వాళ్ల పేరుతోనే రుణమాఫీ అఉవుతుందని సంతకాలు తీయించుకొని రూ.15,05,000 కాజేశారు. ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన రుణమాఫీ ఈ 27 మంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా పోయింది. వాళ్లు తెలుసుకొని లబోదిపోమంటున్నారు. కొంతమంది మాకు ఇచ్చింది కొంతే అని, కొంతమంది రైతులు మాకు అసలే ఇందులో అప్పే లేదని, మరి అప్పు ఎలా రాసుకున్నారని, రైతులు గురువారం సిబ్బందిని ప్రశ్నిస్తూ లిఖితపూర్వకంగా మాకు అప్పు లేకుండా చేయండని ఫిర్యాదు చేశారు. అయితే ఈ పేర్లు ఉన్న రైతులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తూ నిధులు ఈ బ్యాంకులో వేసినట్లు వాటిని రైతులకు చెప్పకుండానే వీల్లు కాజేసి ఈ రైతుల పేరు మీద అప్పు అలాగే ఉంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి ఈ బ్యాంకు నుండి ప్రతి పంట సీజన్‌కు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రాలను బ్యాంకు సిబ్బందికి అప్పగించి ఏలాంటి నష్టం వచ్చిన మీరే భరించాలని చైర్మన్ ఆదేశాలు జారీ చేయడంతో ఎలాంటి నష్టాలు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వచ్చిన కమిషన్‌ను ఒక్కొక్క సెంటర్‌కు ఆరు నుంచి ఏడు లక్షలు ఖర్చు రాసి డబ్బులు అన్ని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయకుండా కేవలం ట్రక్ సీట్లు మాత్రమే మిల్లులకు పంపి తమకు అనుకూలమైన రైతుల పేర్లు ఇచ్చి ఆ రైతుల ఖాతాలో జమ అయిన డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోని సీఈఓ శ్రీనివాస్‌లు ఉన్న సమయంలో 36 మంది రైతులు ఈ బ్యాంకులో 85లక్షల ఫిక్స్ డిపాజిట్ చేసుకున్నారు. శ్రీనివాసులు మీ డబ్బులు కాజేశారని, ఆ డబ్బులు మేము కష్టపడి వసూలు చేసి మీకు ఇప్పిస్తున్నామని చెప్పి వారికి ఇచ్చేదాంట్లో 10 శాతం కమిషన్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బ్యాంకును లాభాల్లోకి తీసుకరావాల్సిన పాలకులు, సిబ్బంది బ్యాంకు నష్టాల పాలయిన పర్వాలేదని ఇష్టం వచ్చినట్టు ఖర్చులు రాసి డబ్బులు కాజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇందులో పనిచేసే సిబ్బంది లక్షల్లో డబ్బులు వాడుకున్న డబ్బులను వడ్డీతో సహా వసూలు చేయకుండా కొంత కొంత వసూలు చేసి మిగతా డబ్బులు చెల్లించకుండా వాళ్ళకని విధులకు తీసుకున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ



బ్యాంకులో పనిచేసే సిబ్బంది డూప్లికేట్ వయసు ధ్రువీకరణ పత్రాన్ని పెట్టి ఉద్యోగం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. చైర్మన్‌కు, సిబ్బందికి విషయం తెలిసిన కూడా చూసి చూడనట్లు పోతున్నారంటే దీనికి అర్థం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వీటన్నిటిపైన ఉన్నతాధికారులు, జిల్లా చైర్మన్ విచారణ జరిపి బాధ్యులపైన చర్యలు తీసుకొని ఈ బ్యాంకు లాభాల్లోకి నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తల్లిపాలే అమృతం

మోటకొండూర్ ప్రభాతవార్త:

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను చిన్నపిల్లల తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు బిడ్డకు ఇవ్వాలని, తల్లి పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డకు ప్రేమ ఆప్యాయత పెరుగుతుందని, బిడ్డకకు మొదట టీకా అంటే తల్లిపాలే, తల్లిపాలలో ఐక్యూ లెవెల్స్ ఉంటాయని, అదేవిధంగా వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తల్లి బిడ్డకు ఆరు నెలల వరకకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ద్రవపదార్థాలు ఇవ్వకూడదని అన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమయ్య, అంగన్వాడీ టీచర్స్ సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, ఆశ వర్కర్లు, చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

